# నినాదం
నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 3 నవంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 12


## మెట్రో రెండు దశకు గ్రీన్ సిగ్నల్

**- పరిపాలనా అనుమతులు మంజూరు**

రెండో దశలో 76.4 కిలోవిరీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణ పనులు చేపట్టేందుకు అనుమతి లభించింది.

వివరాలు 8లో

### కుటుంబ సర్వే దేశంలోనే

### అతిపెద్ద సాహసోపేతమైన

# నిర్ణయం

**మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి!**

**పిసిసి మెంబర్ చిట్టెం అభిజయ్ రెడ్డి!**

**డిసిసి జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 2, (నినాదం న్యూస్):** సమగ్ర కుటుంబ సర్వేలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, టిపిసిసి సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి మరియు డిసిసి అధ్యక్షులు కె ప్రశాంత్ కుమార్ రెడ్డి, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటా సర్వే పై డిసిసి అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన పార్టీ శ్రేణులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లాలోని వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ దేశంలోనే పెద్ద సాహసోపేతమైన నిర్ణయం అన్నారు.

వివరాలు 6లో

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# వెంటనే ప్రారంభించాలి

ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి

**రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతులు విధించడానికి వీలు లేదు**

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి నవంబర్ 2( నినాదం న్యూస్):**

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు.

వివరాలు 4లో

### అకాల వర్షానికి

## అన్నదాత విల... విల

- **15 రోజుల ముందే కొనుగోలు కేంద్రాల ప్రారంభం.**
- **ఇంకా ప్రారంభం కానీ ధాన్యం తూకం.**
- **ధాన్యం రాశుల వద్దే రైతన్న గోస.**



కొల్చారం నవంబర్ 2( నినాదం న్యూస్ ) మండల పరిధిలోని వరిగుంతం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సందర్శించారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నానిన ధాన్యం కుప్పలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటికీ ఇంకా ధాన్యం తూకం జరగకపోవడంతో ఎక్కడి దాన్యం రాశులు అక్కడే ఉండడంతో రైతుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి లేదని, ధాన్యం కొనుగోలులో ప్రణాళిక లేదని విమర్శించారు.

వివరాలు 6లో

## సాగర్‌లో పర్యాటక శోభ

# శ్రీశైలం వరకు లాంచీ ప్రారంభం



**నాగార్జునసాగర్, నవంబర్2 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు అద్భుత బోటు ప్రయాణాన్ని కార్తీక మాసం తొలిరోజు శనివారం పర్యాటకశాఖ ప్రారంభించింది. గత ఐదేళ్లుగా ప్లాన్ చేస్తున్నప్పటికీ నాగార్జునసాగర్ డ్యాం లో సరైన మట్టంలో నీటి లభ్యత లేకపోవడం, కరోనా మహమ్మారి తదితర కారణాలవల్ల వాయిదా పడుతూ వచ్చింది.

వివరాలు 7లో

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 3 నవంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 12


## మెట్రో రెండు దశకు గ్రీన్ సిగ్నల్

**- పరిపాలనా అనుమతులు మంజూరు**

రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణ పనులు చేపట్టేందుకు అనుమతి లభించింది.

వివరాలు 8లో

## కుటుంబ సర్వే దేశంలోనే అతిపెద్ద సాహసోపేతమైన నిర్ణయం

**మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి!**

**పిసిసి మెంబర్ చిట్టెం అభిజయ్ రెడ్డి!**

**డిసిసి జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 2, (నినాదం న్యూస్):** సమగ్ర కుటుంబ సర్వేలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, టిపిసిసి సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి మరియు డిసిసి అధ్యక్షులు కె ప్రశాంత్ కుమార్ రెడ్డి, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటా సర్వే పై డిసిసి అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన పార్టీ శ్రేణులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లాలోని వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ దేశంలోనే పెద్ద సాహసోపేతమైన నిర్ణయం అన్నారు.

వివరాలు 6లో

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి

రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతులు విధించడానికి వీలు లేదు

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి నవంబర్ 2( నినాదం న్యూస్):**
జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు.

వివరాలు 4లో

## అకాల వర్షానికి అన్నదాత విల... విల

**- 15 రోజుల ముందే కొనుగోలు కేంద్రాల ప్రారంభం.**

**- ఇంకా ప్రారంభం కానీ ధాన్యం తూకం.**

**- ధాన్యం రాశుల వద్దే రైతన్న గోస.**



**కొల్చారం నవంబర్ 2( నినాదం న్యూస్ )** మండల పరిధిలోని వరిగుంతం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సందర్శించారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నానిన ధాన్యం కుప్పలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటికీ ఇంకా ధాన్యం తూకం జరగకపోవడంతో ఎక్కడి దాన్యం రాశులు అక్కడే ఉండడంతో రైతుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి లేదని, ధాన్యం కొనుగోలులో ప్రణాళిక లేదని విమర్శించారు.

వివరాలు 6లో

## సాగర్‌లో పర్యాటక శోభ శ్రీశైలం వరకు లాంచీ ప్రారంభం



**నాగార్జునసాగర్, నవంబర్2 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు అద్భుత బోటు ప్రయాణాన్ని కార్తీక మాసం తొలిరోజు శనివారం పర్యాటకశాఖ ప్రారంభించింది. గత ఐదేళ్లుగా ప్లాన్ చేస్తున్నప్పటికీ నాగార్జునసాగర్ డ్యాం లో సరైన మట్టంలో నీటి లభ్యత లేకపోవడం, కరోనా మహమ్మారి తదితర కారణాలవల్ల వాయిదా పడుతూ వచ్చింది.

వివరాలు 7లో

# ధాన్యం కొనుగోలు చేసేదెన్నడో...

- అకాల వర్షాలతో రైతుల ఆందోళన
- సర్కారు కేంద్రాల్లో కానరాని కొనుగోళ్లు
- తక్కువ ధరకు కొంటున్న వ్యాపారులు
- క్వింటాలుకు రూ.300 నుండి 400 వరకు తగ్గింపు
- కాంటాలు కావు.. మిల్లుల కేటాయింపుల్లేవు



**తుంగతుర్తి,నవంబర్2(నినాదం న్యూస్):**

ఆరుగాలం కష్టపడి పండించిన పంట ను అమ్ముకోవడానికి అన్నదాతలు అరిగోస పడుతున్నారు. కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా,ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో రేయింబవళ్లు వడ్ల రాశుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. అకాల వర్షానికి రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. వడ్లను ఉదయం ఎండపోసి,సాయంత్రానికి వర్షం బయానికి కుప్పపోసి కాపలా ఉంటూ అదనపు భారాన్ని మోస్తున్నారు. ప్రభుత్వం నుంచి ధాన్యం కొనుగోలుపై స్పందన లేకపోవడంతో విసిగి పోయి దళారులు,వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా వ్యాపారులు క్వింటాలుకు రూ.300 నుండి 400 వరకు ధర తగ్గించి రైతులను దగా చేస్తున్నారు.

'రైతులకు ధాన్యం కొనుగోలుపై రూ.500 బోనస్ ఇస్తాం' అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..బోనస్ సంగతి దేవుడెరుగు.. కనీసం ధాన్యం కొనుగోళ్లను సరిగా చేయడం లేదని రైతులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు పోటీపడి మరీ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కాంటా మాత్రమే పెట్టి,ఫొటోలు దిగి ఉన్నతాధి కారులకు పంపించారు. ఓ వైపు ఎండలు.. మరో వైపు అకాల వర్షాల హెచ్చరికలు.. అయినా ప్రభు త్వ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ధాన్యం కుప్పలతో పడిగాపులు కాస్తున్నారు. ధాన్యం కుప్పలు తెచ్చి 10 నుండి 15 రోజులు గడుస్తున్నా కొనుగోలు మాత్రం కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం ఏ గ్రేడ్ రకానికి క్వింటాకు రూ.23 20, సాధారణ రకం బి గ్రేడ్ క్వింటాకు రూ.23 00లుగా కనీస మద్దతు ధర కల్పించింది. ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సెంటర్ నిర్వాహకులను ధాన్యం తెచ్చి 10 నుండి 15 రోజులు అవుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొదలు పెట్టడం లేదని ప్రశ్నించగా ఇప్పటికీ మిల్లులు కేటాయింపు లేకుండా పోవడం వల్లనే కొనుగోలు ఆగిందని సెంటర్ నిర్వాహకులు చెబు తున్నారనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదు నుగా చేసుకొని ప్రతిపక్ష నాయకులు సైతం విమ ర్శలు చేస్తున్నారు. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం త్వరగ ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రాభించకు ంటే రైతులకు తీవ్ర నష్టాన్ని చేకూర్చినట్టవుతుంది.

# బీసీ సమగ్ర కుల గణన పారదర్శకంగా చేపట్టాలి

**- బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**



**కరీంనగర్, నవంబర్ 2(నినాదం న్యూస్ )**

బీసీ సమగ్ర కుల గణన అత్యంత పారదర్శకంగా చేపట్టాలి అని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కుల గణన ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ విచారణ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ బీసీ కమిషన్ ముందు బీసీ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల ఉన్న రిజర్వేషన్లను కాస్త గత ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల లో 27% ఉన్నటువంటి రిజర్వేషన్లను కుదించి ఎన్నికలు జరిపారు.బీసీలు వివిధ నియోజకవర్గాల్లో , మండలాలు,గ్రామాలలో తీవ్రంగా నష్టపోయారు. ఎంపీటీసీలు, ఎంపీపీ లు,జడ్పిటిసిలు,సర్పంచులు కావాల్సిన వివిధ బీసీ సామాజిక వర్గాలకు చెందిన బీసీలు రిజర్వేషన్లు తక్కువగా ఉండడం వల్ల వారు పదవులను అలంకరించలేకపోయారు. ఇప్పటికీ దేశంలో 2,600 పైచీలకు బీసీ కులాలు ఉంటే కేవలం పార్లమెంటు అసెంబ్లీలో అడుగుపెట్టిన కులాలు 160 కులాలు మాత్రమే అడుగు పెట్టాయి అంటే ఈ లెక్కన చూస్తే అడుగు పెట్టని కులాలు చాలా వరకు ఉన్నాయని బీసీ రిజర్వేషన్లు పెంచడం వల్ల వెనుకబడిన కులాల వారికి సర్పంచులుగా, జెడ్పిటిసిలుగా, ఎంపీటీసీలుగా, ఎంపీపీలుగా పదవులను అలంకరించే అవకాశం ఉంటుంది కాబట్టి ఆ దిశగా సమగ్ర కుల గణన చేపట్టి బీసీల కులాల అభివృద్ధికి పాటుపడే విధంగా కృషి చేయాలని బీసీ కమిషన్ చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చోరీకి గురైన బైక్‌లు

**చౌటుప్పల్, నవంబర్ 2(నినాదంన్యూస్):**

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో రెండు బ్కెక్‌లు చోరికి గురైనట్లు ఎస్సై యాదగిరి తెలిపారు. పట్టణ కేంద్రానికి చెందిన కొంపల్లి మధుకు చెందిన పల్సర్ బైక్, గోశిక ధనుంజయ్యకు చెందిన స్ప్లెండర్ బైక్‌ను జగన్నాథ్ ట్రేడర్స్ ముందు పార్క్ చేశారు. తర్వాత మరుసటి రోజు చూడగా తమ బైక్ కనిపించకుండా పోయిందని గమనించారు. బైక్ కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఫలించలేదు. తమ బైక్‌ను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించి ఉంటారని అనుమానిస్తూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి జన్మదిన వేడుకలు

**కొత్తపల్లిలో అంబరాన్నంటిన సంబరాలు**

**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం న్యూస్)**

రాష్ట్ర శాసనమండలి సభ్యులు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు "బల్మూర్ వెంకట్" జన్మదిన వేడుకలు కొత్తపల్లి హనుమాన్ టెంపుల్ చౌరస్తాలో హుజురాబాద్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి సలీం పాషా ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బల్మూర్ వెంకట్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ జడ్పిటిసి ఆరుకాల విరేశలింగం హమాలీ సంఘం అధ్యక్షులు, వోల్లాల శ్రీనివాస్ మారుతి రెడ్డి రంజిత్ రెడ్డి శ్రీకాంత్ మనోజ్ రెడ్డి రాకేష్ కార్తీక్ వినయ్ చింటూ ప్రవీణ్ సాయి రవి తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి
- రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు
- ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**జగిత్యాల, నవంబర్ 02(నినాదం న్యూస్):**

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. శనివారం నాడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలుపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామని, జిల్లాలో అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లలో స్పేస్ అందుబాటులో ఉందని, రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు నమోదు తప్పనిసరి



**కొడంగల్ నవంబర్ 2 (నినాదం న్యూస్)**
ప్రజాస్వామ్య పాలనలో 17 ఏళ్ళు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు కావడం తప్పనిసరి అని, ఇది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అనీ కొడంగల్ మండల తహసీల్దార్ బి.విజయ్ కుమార్ అన్నారు. శనివారం పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాతకొడంగల్‌లోని గిరిజన రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. 01 జనవరి 2025నాటికి 17 ఏళ్ళు నిండిన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈనెల 9,10తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఉంటుందని,17 ఏళ్ళు నిండి ఓటరు జాబితాలో చేరనివారు స్థానిక బిఎల్ఓలను సంప్రదించి, తమ పేరును నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత,కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి బాధ్యతల స్వీకరణ

**- కాంగ్రెస్ యువ నాయకుడు కౌడ శ్రీనివాస్ గుప్తా**

**మెదక్ ప్రతినిధి నవంబర్ 2 (నినాదం న్యూస్)**
మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియామకమైన చిలుముల సుహాసిని రెడ్డి ఈనెల 4న పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. చైర్ పర్సన్‌గా నియమించి పది రోజులు దాటుతున్న అధికారికంగా బాధ్యతలు తీసుకోలేదు. ఈనెల4న మంత్రులు కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహ సమక్షంలో బాధ్యతలు తీసుకోనున్నారు. ఈ కార్యక్రమానికి కౌడిపల్లి మండలం తో పాటు నియోజకవర్గం నుంచి ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కౌడిపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యుడు కౌడ శ్రీనివాస్ గుప్తా కోరారు.



## బాలాజీ తాపీ మేస్త్రి నూతన కార్యవర్గానికి సన్మానం

**మహేశ్వరం, నవంబర్ 2 (నినాదం న్యూస్)**
కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం బాలాజీ తాపీ మేస్త్రి నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కాలే శ్రీరాములు, ఉపాధ్యక్షుడు సిద్దిగారి మహేష్, సంఘం సీనియర్ సభ్యులు బాల్ రాజ్, పోతగళ్ల కృష్ణలను స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సంఘం సభ్యులు,తాపీ మేస్త్రి సంఘం పలు సమస్యలను మాజీ సర్పంచ్ దృష్టికి తీసుకురాగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. తాపీ మేస్త్రి సంఘానికి తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గం కలిసికట్టుగా పనిచేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రైసస కోఆర్డినేటర్ మంగళపల్లి నరసింహ, మాజీ వార్డు సభ్యులు గురిగళ్ళ జంగమ్మ రామచంద్రయ్య, తాపీ మెస్త్రి సభ్యులు మంకీ జంగయ్య, రాములు, పారెష్, వీరేష్, నరసింహ, శేఖర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**- గోడౌన్ లను గుర్తించాలి**
**- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**

**మెదక్ ప్రతినిధి నవంబర్ 2 (నినాదం న్యూస్)**
జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలుపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.



జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ వీసీలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ ఎం నాగేష్,, సివిల్ సప్లై, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణన సర్వేను విజయవంతం చేయండి

**- పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు**
**- కులగణన చరిత్రలో ఒక మైలురాయి**
**- పదేళ్లలో చేయలేని అభివృద్ధి పది నెలల్లో చేశాం**
**- నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్**

**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కులగణన సర్వే ఒక బృహత్తర కార్యక్రమమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం కరీంనగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ఆయన పాల్గొన్నారు,ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారి భవిష్యత్తును నిర్ణయించేవని ఇందుకు ముందుగా ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వేను ప్రతి ఒక్కరూ పాల్గొనేలాగా అందరూ కృషి చేయాలని కోరారు.ఈ సర్వే పట్ల అవగాహన లేని నాయకులు ఊర్లో పెళ్లికి కుక్కల హడవిడిలా ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని,సంబంధం లేని విషయాలకు ముడి పెట్టుకొని



మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన పది నెలల్లో చేసి చూపెట్టమని ఇది ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పురుమల్ల శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్,సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ సత్తు మల్లేష్,మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకి ప్రైవేట్ టీచర్లు అర్హులే

**- జమ్మికుంట తహశీల్దార్ రమేష్ బాబు**

**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం న్యూస్)**
పట్టభద్రులఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు కొరకు ప్రభుత్వ టీచర్స్ యూనియన్స్,తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇంటర్ కళాశాలలో పనిచెసే, ఐటిఐ కళాశాల పనిచేసే లెక్చరర్లు నవంబర్ 6 లోపు ఓటు నమోదు చేసుకోవాలని జమ్మికుంట తహసీల్దార్ రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసే హక్కు హైస్కూల్లో పనిచేసే హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు, పీఈటీలు, లాంగ్వేజ్ పండిట్స్, కేజీబీవీ, మోడల్ స్కూల్ టీటర్లు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ హై స్కూళ్లలో, ఇంటర్ విద్యతో సమానంగా ఉన్న ఇతర కళాశాలలో పనిచేసే ప్రైవేట్ లెక్చరర్లు ఓటు నమోదు చేసుకొనుటకు అర్హత కలిగి ఉన్నారని అన్నారు. సరైన అవగాహన లేకుండా ఓటు నమోదు కార్యక్రమం అనేనక మంది చేసుకోవడం లేదని ఆన్‌లైన్‌లో ఫామ్ నెంబర్ 19 నింపి దానితోపాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ హైస్కూల్లో



కానీ ఇంటర్ కళాశాలలో విద్య బోధన చేసి ఓటర్ నమోదు తేదీ కంటే ముందు కనీసం 3 ఏళ్లు కచ్చితంగా బోధించి ఉండాలని ఎన్నిచోట్ల పని చేసినప్పటికీ 3 ఏళ్లు బోధించినట్లు సర్వీస్ సర్టిఫికెట్‌పై ఆ విద్యాసంస్థ ఉన్నత అధికారి సంతకం తప్పనిసరిగా ఉంటేనే ఓటు నమోదుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో టీచర్ ఎమ్మెల్సీకి ఓటు నమోదు చేసుకున్నప్పటికీ మళ్లీ నవంబర్ ఆరో తేదీ లోపు ఓటు నమోదు చేసుకున్న వారు మాత్రమే ఓటు వేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకొని వారు ఫారం నెంబర్ 19 నింపి సంబంధిత తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించిన టీచర్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయడం జరుగుతుందని ఫారం తో పాటు పాస్ ఫోటో, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డ్, విద్యా బోధన చేసినట్టుగా 3 సంవత్సరాల సర్వీస్ సర్టిఫికెట్ ని జతపరిచి ఓటును నమోదు చేసుకోవాలని తెలిపారు.

# కమీషన్లకు కక్కుర్తి పడి కేంద్ర నిధులను డైవర్ట్ చేశారు

**-పగలు పంతాలతో సాధించిదేమిటి?**
**-కలిసికట్టుగా అభివృద్ధి చేద్దాం**
**-మోదీ హయాంలో రాష్ట్రానికి అత్యధిక సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరు**
**-గడ్కరీకి ప్రత్యేక కృతజతలు**
**కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంసహా కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల హాజరు**
**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, నవంబర్ 2(నినాదం న్యూస్ ):** పగలు, పంతాలు, రాజకీయ కక్షలతో సాధించేదేమీ లేదు. కార్యకర్తలు కొట్టుకోవడం, గొడవలు పడటం తప్పు. ఎన్నికల వరకే రాజకీయాలు. ఆ తరువాత రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధి చేసుకుందాం. ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దాం.అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడూ ప్రోటోకాల్ పాటించలేదని, కేంద్రం మంజూరు చేసిన నిధులను కూడా దారి మళ్లించిందని మండిపడ్డారు. కమీషన్లు, పేరు ప్రఖ్యాతలకే ప్రాధాన్యమిచ్చిందే తప్ప నిబంధనల ప్రకారం పనిచేయలేదని, అధికారులను కూడా పనిచేసుకోనివ్వలేదని అన్నారు. చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల కేంద్రానికి విచ్చేసిన బండి సంజయ్ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభతో కలిసి రూ.25 కోట్ల వ్యయంతో మల్యాల చౌరస్తా నుండి కాచారం వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా నేతలతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రోటోకాల్ ప్రకారం కార్యక్రమాన్ని పూర్తి చేయడాన్ని గమనించిన బండి సంజయ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే అందరికీ నమస్కారం. చాలా రోజుల తరువాత ప్రోటోకాల్ ను పాటించడం కన్పించింది. ఇది మంచి వాతావరణం. అధికారులు కూడా ఆనందంగా ఉన్నారు. గతంలో ఎట్లుందో మీరు చూశారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రోటోకాల్ పాటించలే. నిబంధనలను ఉల్లంఘించు. కమీషన్లకే పరిమితమై పనులు చేయలే. నిబంధనలు పాటించలేదు ఎన్నికల వరకే రాజకీయాలు నియోజక వర్గ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాలన్నదే మా అభిమతం. ఈసారి కేంద్రం ఇచ్చిన నిధులను సద్వినియోగమయ్యేలా ఈరోజు మంజూరు చేసిన రూ.25 కోట్ల నిధులను మల్యాల నుండి కాచారం వరకు డబుల్ లేన్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉంది. రోడ్డు విస్తరణ కోసం నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ కి, నితిన్ గడ్కారీ కి ప్రత్యేక కృతజ్ఞతలు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. ఈ రోడ్డు విస్తరణ పనుల విషయంలో సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు అభినందనలు తెలిపిన సంజయ్

# కురుమలకు ఎస్ఎన్ టి రిజర్వేషన్ పునరుద్దరించి అమలు చేయాలి

**-బీసీ కమిషన్ చైర్మన్ కు కురుమ సంఘం తరుపున వినతి పత్రం ఇచ్చిన జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ**



**కరీంనగర్, నవంబర్ 2 (నినాదం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ, రాష్ట్ర కార్యదర్శి ఎలుకపెల్లి లచ్చన్న కురుమ, ట్రస్ట్ అధ్యక్షులు చిగుళ్ళ శ్రీనివాస్ కురుమ కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ నాలుగు జిల్లాల కలెక్టర్ల సమక్షంలో జరిగిన బిసి కులాల అవగాహన సదస్సులో తెలంగాణలోని కురుమ కులం యొక్క సమస్యల పరిష్కారం కోసం తీసుకో వలసిన నిర్ణయాల గురించి వారికి విన్నపించడం జరిగినది. ముఖ్యంగా గతంలో ఉన్న 1970 సంవత్సరమునకు ముందు కురుమ కులస్తులకు అర్థ సంచార జాతులు సెమీ నోమాడిక్ ట్రైబస్ ఎస్ ఎన్ టి సర్టిఫికెట్ ఇస్తూ ప్రత్యేక రిజర్వేషన్ , అప్పటి జనాభాకు తగినట్టుగా ఏడు శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం తెలంగాణలోని కురుమలు నేడు బీసీ బి గ్రూపులో ఉన్న ఇతర కులాలతో విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక మొదలైన అన్ని రంగాలలో పోటీపడే స్థాయిలో కానీ, వారితో సమానముగా ఢీకొని పంచుకునే స్థాయిలో కానీ, స్థితిలో గాని కురుమ కులస్తులు లేనందున గతంలో ఉన్న అర్ధ సంచార జాతుల ఎస్ ఎన్ టి సర్టిఫికెట్ పునరుద్దరించి ఏడు శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుచున్నాము. కురుమల వృత్తి గొర్రెల పెంపకం అయినందున గొర్రెల మేత కోసం రాత్రనకా, పగలనకా అడవుల్లో సంచార జీవనం చేస్తూ మన్నెం పేరుతో ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళుచు సమాజానికి దూరంగా ఉండటం వలన నేటి పరిస్థితులలో గొర్రెల మేపడానికి చెలకలు గాని, బీడు భూములు గానీ లేనందున నానా అవస్థలు పడుతున్నందున నేటి యువత గొర్ల పెంపకం వృత్తిని వదిలేసి ఉపాధి కోల్పోవుచున్నారు. ఈ వృత్తి అంతరించి పోయే ప్రమాదం ఏర్పడి నందున, ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ఒకేసారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల మాదిరిగా వలె రాష్ట్రంలోని ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు, జిల్లా యూనియన్లకు, రాష్ట్ర ఫెడరేషన్ కు ఏకకాలంలో ఒకేసారి ఎన్నికలు జరిపించి ప్రత్యేక నిధులు కేటాయించి గొర్రెల పెంపకం దారులకు తగు సౌకర్యాలు కల్పింఛి, సమస్యల పరిష్కారానికి తగినన్ని నిధులు కేటాయించాలని, 50 సంవత్సరాలు దాటిన గొర్రెల కాపరులకు నెలకు 5000/- రూపాయల పెన్షన్ ఇవ్వాలని, పది లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, నేటి యువతకు దళిత బంధు మాదిరిగా 10 లక్షలు ఇచ్చి ఈ వృత్తిని కాపాడాలని, వినతి పత్రం లో బిసి కమీషన్ కోరారు.

# కుల గణన పై విస్తృతస్థాయి సమావేశం

**మెదక్ ప్రతినిధి నవంబర్ 2 (నినాదం న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కుల గణన పై విస్తృత స్థాయి సమావేశం మెదక్ పట్టణం లొని ద్వారక గార్డెన్ లో నిర్వహించారు. ఈ కులగరణ ద్వారా రాష్ట్రంలోని ప్రజలందరికీ సామాన్యాయం జరగడమే కాకుండా ప్రజలందరూ సమాన అవకాశాలు లభిస్తాయని, ఉద్యోగ అవకాశాలలో కూడా సమన్యాయం చేసే విధంగా ఈ కుల గణన ఎంతగానో దోహదపడుతుందన్నారు. అనంతరం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డిపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ.. గడిచిన 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి కుల గణన చేయడంలో విఫలమైందని, ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలను, పూర్తిస్థాయిలో చేరపోయాక పోవడం వలనే ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ, జూడు యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కుల గణన నిర్వహిస్తామని, చెప్పి మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ముఖ్య అతిథిలుగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, టిపిసిసి అధ్యక్షుడు ఆవుల రాజిరెడ్డి, పీసీసీ సభ్యులు సుప్రభాత్ రావు డీసీసీ అధ్యక్షుడు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## డి.ఎస్.పి మహాసభను విజయవంతం చేయండి

**భీమదేవరపల్లి నవంబర్ 2 (నినాదం న్యూస్) :** నేడు హైదరాబాదులో జరగబోయే ధర్మ సమాజ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని,హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో మండల ప్రధాన కార్యదర్శి మంద రాజు మహారాజు పిలుపునిచ్చారు.ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఆదిభట్ల కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

## హిమసోయగం.. వెల్లటూర్‌ను కప్పేసిన పొగమంచు



**వెల్గటూర్,నవంబర్02(నినాదం న్యూస్):** మండలంలో శనివారం ఉదయం పొగమంచు అందాలు కనువిందు చేశాయి.ఆయా గ్రామాల్లో పంట పొలాలను పొగమంచు దట్టంగా కమ్మేయడంతో సహజ సిద్ధమైన మంచు దుప్పటి అందాలు చూపరులను కట్టిపడేశాయి.పంట పొలాలపై,రహదారులపై ఎటు చూసినా పొగ మంచు దట్టంగా వ్యాపించడంతో రోడ్లు పూర్తిగా మసకబారిపోయాయి.ఉదయం ఎనిమిది గంటల వరకు కూడా ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక పోవడంతో వాహనదారులు హెడ్ లైట్లు వేసుకుని ప్రయాణం చేయాల్సి వచ్చింది.పోగమంచు వల్ల మన ప్రాంతం కొద్దిసేపు ఊటీ,కోడై కెనాల్ వాతావరణాన్ని తలపించాయని పలువురు మార్నింగ్ వాకర్స్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రెండు నెలలు గడిచినా వేతనాలు అందడం లేదు



**కొడంగల్ నినాదం:** ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల ఇన్స్ ట్రక్టర్స్ గా విధులు నిర్వహిస్తున్న వారికి రెండు నెలలు గడుస్తున్నా తమకు వేతనాలు ఇవ్వడం లేదని శనివారం దౌల్తాబాద్ మండల విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఆగష్టు 19 నుంచి విధులు నిర్వహిస్తున్నామనీ, రెండు నెలలు గడిచిపోయిందనీ, వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ, రవాణా ఛార్జీలతో ఇబ్బందులు పడుతున్నామనీ ప్రభుత్వం వెంటనే వేతనాలు విడుదల చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వెంకటప్ప, రాజు, చెన్నప్ప,నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## వరికొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

**కొడంగల్, నినాదం:** వరికొనుగోలు కేంద్రాలు చేపట్టాలని బిఆర్ ఎస్ పార్టీ బొంరాస్ పేట్ మండల ఉపాధ్యక్షుడు ముడావత్ లక్ష్మణ్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వానాకాలం పంట చేతికి వచ్చిందని, ఇప్పటికే చాలా మంది రైతులు వరికోతలు కోసి వడ్లు కల్లంలో పెట్టుకున్నారనీ వాపోయారు. వరికోతలు ప్రారంభమైనా, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం దారుణమన్నారు. వరికి మద్దతు ధర?2500 ఇస్తామని గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు.రైతురుణమాఫీ అందలేక,పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా అందలేక చాలా మంది రైతులు అప్పులతో సతమతమవుతున్నారనీ, రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని వెంటనే వరికొనుగోలు చేసి, డబ్బులు వెంటనే రైతులకు అందజేయాలని కోరారు

# అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న డి ఈ ఓ ను సస్పెండ్ చేయాలి

## డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి



**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు గత నాలుగు సంవత్సరాల పైగా ఒకే జిల్లాలో పనిచేయడం వల్ల అధికార దుర్వినియోగానికి, అక్రమాలకు పాల్పడుతున్నారని డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవాల నరహరి తూముల తిరుపతి రాష్ట్ర ఉపాధ్యక్షులు వి రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.డిఇఓ జనార్ధన్ రావు ఉపాధ్యాయులను అకారణంగా సస్పెండ్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. గత జూన్ లో జరిగిన బదిలీలలో ఉపాధ్యాయులు స్వాజుకు దగ్గరగా వెళ్లలేదని 17 మందికి షోకాజు నోటీసులు ఇచ్చి ఏడుగురిని సస్పెండ్ చేయడం జరిగింది. ఇందులో ఐదుగురిని అక్రమంగా సస్పెండ్ చేయడం జరిగిందని అన్నారు.గత ఎస్సెస్సీ పరీక్షలు, స్పాట్ వాల్యుయేషన్ లో ముగ్గురు ఉపాధ్యాయులను,అలాగే వేసవి సెలవుల్లో ఇద్దరు మహిళా ఉపాధ్యాయులను కూడా అకారణంగా సస్పెండ్ చేశారని పేర్కొన్నారు.ఉపాధ్యాయులను అకారణంగా సస్పెండ్ చేయడం వలన విద్యార్థులకు నష్టం జరుగుతున్నది తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని,317 జీవో అమలులో తన అనుయాయులైన కొందరు జూనియర్లకు కరీంనగర్ జిల్లాను కేటాయించి లబ్ధి చేకూర్చి సీనియర్లను ఇతర జిల్లాలకు కేటాయించి అవకతవకలకుపాల్పడ్డారని అన్నారుఇటీవల పదోన్నతుల్లో సీనియర్ కు పదోన్నతి ఇవ్వకుండా జూనియర్ కు పదోన్నతి కల్పించి అక్రమాలకు పాల్పడినట్లు తెలిపారు.ప్రతిరోజు ఉదయం పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరుకు సంబంధించి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 38 కాలమ్ లు గల ఫార్మాట్ ను సొంతంగా రూపొందించి ప్రార్ధన అయిన మరుక్షణమే పంపాలని లేనిచో క్రమశిక్షణా చర్యలు తీసుకుంటానని మెసేజ్ ల ద్వారా ప్రధానోపాధ్యాయులను వేధిస్తున్నారు. 38 కాలమ్ లు గల ఫార్మాట్ ను పూరించడం వలన సమయం వృధా కావడమే తప్ప విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు.పాఠశాల ల సందర్శన పేరిట మధ్యాహ్నం 4 గంటలకు వెళ్లి ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులను నిలబెట్టి, మహిళా ఉపాధ్యాయులు అని కూడా చూడకుండా సాయంత్రం 6.30 గం.ల వరకు విద్యారంగానికి సంబంధం లేని అంశాలను చర్చించి అనవసరమైన కారణాలు చూపి మెమోలు జారీ చేసి మానసికంగా వేధిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వీరు గత నాలుగు సంవత్సరాల నుండి కార్యాలయ సందర్శన వేళల్లో ఏనాడూ కార్యాలయంలో ఉపాధ్యాయులకు గాని, ముందస్తు సమాచారం ఇచ్చి వచ్చిన ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులకు గాని అందుబాటులో ఉండడం లేదనిఆర్టీఐ కింద అడిగిన సమాచారం ఇవ్వకపోవడం, ఆర్టీఐ దరఖాస్తులు తీసుకోకుండా ఆర్టీఐ నియమాలు ఉల్లంఘిస్తున్నారని తెలిపారు.చిన్న చిన్న కారణాలతో ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తున్న కరీంనగర్ డిఇఓ జనార్ధన రావు తానే స్వయంగా అనేక అవకతవకలకు, అక్రమాలకు మరియు అధికార దుర్వినియోగానికి పాల్పడిన విషయానికి సంబంధించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ నేటికీ ఏలాంటి చర్యలు లేవని వెంటనే డిఇఓ జనార్ధన్ రావు అధికార దుర్వినియోగం, అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఆవాలలి నరహరి,తూముల తిరుపతి రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.రాజిరెడ్డి లు పాఠశాల విద్య, డైరెక్టర్ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి లను ఒక ప్రకటనలో కోరారు.

# సమగ్ర కుటుంబ సర్వే దేశంలోనే అతిపెద్ద సాహసోపేతమైన నిర్ణయం

**-మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి!**

**-పిసిసి మెంబర్ చిట్టెం అభిజయ్ రెడ్డి!**

**-డిసిసి జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి!**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్) నవంబర్ 2:** సమగ్ర కుటుంబ సర్వేలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, టిపిసిసి సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి మరియు డిసిసి అధ్యక్షులు కె ప్రశాంత్ కుమార్ రెడ్డి, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటా సర్వే పై డిసిసి అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన పార్టీ శ్రేణులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు జిల్లాలోని వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ దేశంలోనే పెద్ద సాహసోపేతమైన నిర్ణయం అన్నారు. బడుగు బలహీన వర్గాలకు కచ్చితత్వంతో సంక్షేమ ఫలాలు అందించాలని ఉద్దేశంతోనే తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ ఈ సర్వేలో భాగస్వామ్యం కావాలన్నారు. కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని జిల్లాలో పటిష్ట నాయకత్వం ఉందని పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. దేశంలోనే యంగెస్ట్ టిపిసిసి సభ్యులైన చిట్టెం అభిజయ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సామాజిక, రాజకీయ కుల గణన చేపట్టడం జరిగిందన్నారు. పని చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్న ప్రతిక్షణం అధికారులతో సమన్వయం చేసుకొని కాంగ్రెస్ క్యాడర్ సర్వేలో పాలుపంచుకోవాలని కోరారు. సర్వే దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ మారుతుందన్నారు. డిసిసి అధ్యక్షుడు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఈనెల ఆరవ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ లోపు కులగనన పూర్తి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ సమగ్ర కుటుంబ సర్వే పై ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు ఎండి గౌస్, ప్రసన్న కుమారి రెడ్డి, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం,శివకుమార్,నరహరి,పేట మరియు కోస్గి పట్టణ కౌన్సిలర్లు మహేష్ శ్రీనివాస్, ఇద్రిస్, కోణం గేరి హన్మంతు, కాంత్ కుమార్,బోయ శరణప్ప,రవికుమార్, మల్లేష్, సింగిల్ విండో చైర్మన్ లు, డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, బ్లాక్, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో దేవుని ఎర్రవల్లి పాఠశాలలో ప్రతిరోజు మధ్యాహ్న భోజనం ఏర్పాటు

**చేవెళ్ల నవంబర్ 02(నినాదం న్యూస్):-** సొంత నిధులతో దేవుని ఎర్రవల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలో స్కూల్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని పూనుకున్నారు. ఈ ఉచిత భోజన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షయపాత్ర భోజనం వల్ల విద్యార్థులకు పోషకాలు లభించడం లేదని ఎక్కడో దూర ప్రాంతాలలో ఉదయం చేసుకొని అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తున్నారని ఆ భోజనం రుచికరంగా లేకపోవడం వలన విద్యార్థులు ఎవరు కూడా ఇష్టంగా తినడం లేదని విద్యార్థులు అనారోగ్యాల పాలు కాకూడదని స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలోచించి ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం అభినందనీ యమని అన్నారు. స్కూల్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సామ రంగారెడ్డి ఉపాధ్యక్షులు కరికే శ్రీనివాస్ , గ్రామస్తులు బేగరి అరుణ్ కుమార్, పాల్గొన్నారు.

# అకాల వర్షానికి అన్నదాత విల...విల....

**- 15 రోజుల ముందే కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

**- ఇంకా ప్రారంభం కానీ ధాన్యం తూకం**

**- ధాన్యం రాశుల వద్దే రైతన్న గోస**



**కొల్చారం నవంబర్ 2( నినాదం న్యూస్ ):** మండల పరిధిలోని వరిగుంతం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సందర్శించారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నానిన ధాన్యం కుప్పలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటికీ ఇంకా ధాన్యం తూకం జరగకపోవడంతో ఎక్కడి దాన్యం రాశులు అక్కడే ఉండడంతో రైతుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి లేదని, ధాన్యం కొనుగోలులో ప్రణాళిక లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించిన రోజులు గడుస్తున్న తూకం జరగడం లేదన్నారు. వేల రూపాయలు ఖర్చు పెడుతూ టాపర్లు కిరాయికి తెచ్చుకొని వర్షానికి తడిసిన వడ్లను ఆరబెడుతూ కష్టపడుతున్నారన్నారు. ఓవైపు బీహార్ నుంచి లేబర్ వచ్చి 20 రోజులు గడుస్తున్నా పనులు లేక తిరిగి వెళ్లడానికి సిద్ధపడుతున్నారన్నారు. వారిని పోషించే భారం కూడా రైతులపైనే పడుతుందన్నారు. రైతుకు బోనస్ ఇచ్చిన లాభం లేదని ప్రభుత్వ నిర్లక్ష్యం మూలాన ధాన్యం తూకం జరిగేసరికి ఐదు నుండి పదివేల రూపాయల అధిక భారం రైతు నెత్తిన పడుతుందన్నారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం ఇంకా మిల్లర్లను కేటాయించలేదన్నారు. మిల్లర్లను అడగగా ప్రభుత్వం తమకు బ్యాంకు భరోసా ఇవ్వాలని నిబంధన పెట్టిందని, దొడ్లబడ్లను క్వింటాల్కు 68 కిలోల ఇవ్వగా సన్న రకాన్ని కూడా అదే మోతాదులో ఇవ్వాలని కోరుతోందని తమకు సన్నరకంలో 58 కిలోలు మాత్రమే వస్తాయంటున్నారన్నారు. వెంటనే మిల్లర్లను కేటాయించి తూకం జరిగేలా చూడాలన్నారు. సన్న రకం తో పాటు దొడ్డురాకానికి కూడా బోనస్ ఇవ్వాలన్నారు. తేమశాతం చూడకుండా పండించిన ప్రతి గింజలు కొనుగోలు చేయాలన్నారు. మరో రెండు రోజులలో కొనుగోలు చేపట్టకపోతే రైతులతో కలిసి రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

# అనంతగిరి జాతర నిర్వహణ ప్రభుత్వమే చేపట్టాలి



**వికారాబాద్ ప్రతినిధి నవంబర్ 2 నినాదం న్యూస్:** కార్తీక మాసం – అనంతగిరి జాతరలో భక్తుల వసతులు మరియు సౌకర్యాల ఏర్పాటు ప్రభుత్వమే నిర్వహించాలని, అనంతగిరి పరిరక్షణ సమితి, దేవాదాయ శాఖ వారు సబ్ కలెక్టర్ లింగా నాయక్ తో చర్చించి, మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి పరిరక్షణ సమితి సభ్యులు అంజిరెడ్డి, శ్రీనివాస్, నరసింహులు, వికారాబాద్ జిల్లా ధార్మిక సెల్ ఇంచార్జ్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ మోహన్ రెడ్డి, వికారాబాద్ టౌన్ ప్రెసిడెంట్ నరోత్తం, వికారాబాద్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బి.విజయలక్ష్మి, రెడ్డి సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి దంపతులను కలిసిన వడ్ల నందు



**చేవెళ్ల ప్రతినిధి నవంబర్ 2** చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, అపోలో జెఎండి సంగీతా రెడ్డి దంపతులు కార్తీక మాసం ప్రారంభోత్సవం సందర్భంగా అపోలో హాస్పిటల్ క్యాంపస్ లోని వెంకటేశ్వర దేవాలయంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, మోమిన్ పెట్ మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు భుజంగారెడ్డి.

# నిజామాబాద్‌లో దట్టమైన పొగమంచు


**- పలు జిల్లాల్లోనూ పొగమంచు ఆవరింపు**

**నిజామాబాద్, నవంబర్2 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లాలో దట్టమైన పొగమంచు ఆవరించింది. వేకువ జామున భారీగా పొగమంచు కురవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిరది. ఇందూరు పట్టణంలో కనుచూపుమేరలో పొగ మంచు నెలకొంది. ముందు వెళ్తున్న వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో వాహనదారులు లైట్లు వేసుకొని ముందుకు సాగారు. చలితో ప్రజలు వణికిపోయారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లాలో కూడా పొగమంచు భారీగా గురిసింది. జిల్లాలోని జన్నారం, దండేపల్లి మండలాల్లో పొగమంచు అలముకున్నది. వికారాబాద్ జిల్లాలోనూ పొంగమంచు ఆవరించింది. శనివారం ఉదయం వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి కొండల పరిసరాలను మంచు దుప్పటి కమ్మేసింది. పొగమంచు ప్రభావంతో పరిసరాలు స్పష్టంగా కన్పించని పరిస్థితి నెలకొంది. ఉదయం పూట జనం ఇళ్లనుంచి బయటకు రావడం లేదు. వికారాబాద్ జిల్లాలో పొగమంచు కమ్ముకుంది. ఉదయం ఏడున్నర గంటల్కెనా రోడ్డు కనిపించని పరిస్థితి నెలకొంది. రోడ్డు కనిపించకపోవడంతో వాహనదారుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లైట్లు వేసుకొని మరి ప్రయాణం చేయాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. అనంతగిరి కొండల్లో చూపరులను మంచు ఆకట్టుకుంటుంది. అనంతగిరి కొండల్లో అడవులు అరకు అందాలను తలపిస్తున్నాయని ప్రజలు అన్నారు. ఉదయం తొమ్మిదింటి వరకూ పొగమంచు కమ్ముకుంటోంది. గాలిలో తేమశాతం పెరగడంతో ఉదయం వేళల్లో వికారాబాద్ జిల్లాలోని చాలా గ్రామాల్లో పొగమంచు కమ్ముకుంటోంది. తెల్లవారుజామున 5గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు గ్రామాలతో పాటు రహదారులను మంచు తెరలు కమ్మేస్తున్నాయి. అలర్జీ, ఆస్తమా, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, బీపీ, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. చలి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు ఉన్ని దుస్తులు వినియోగించాలని వైద్యులు సలహాలు ఇస్తున్నారు.

# సాగర్‌లో పర్యాటక శోభ
# శ్రీశైలం వరకు లాంచీ ప్రారంభం



**నాగార్జునసాగర్, నవంబర్2 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు అద్భుత బోటు ప్రయాణాన్ని కార్తీక మాసం తొలిరోజు శనివారం పర్యాటకశాఖ ప్రారంభించింది. గత ఐదేళ్లుగా ప్లాన్ చేస్తున్నప్పటికీ నాగార్జునసాగర్ డ్యాం లో సరైన మట్టంలో నీటి లభ్యత లేకపోవడం, కరోనా మహమ్మారి తదితర కారణాలవల్ల వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుత వర్షాకాల సీజన్లో విస్తృతస్థాయిలో వర్షాలు పడడం వల్ల కృష్ణానది తీరం వెంట, అటు శ్రీశైలం నుండి ఇటు నాగార్జునసాగర్ డ్యాం వరకు గరిష్ట మట్టంలో నీటి లభ్యత ఉండటం వల్ల రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు ఈ బోట్ ప్రయాణాన్ని ప్రారంభించింది. దాదాపు 120 కిలోమీటర్ల దూరం ఉండే ఈ లాంచ్ ప్రయాణానికి మొట్టమొదటి రోజున తెలంగాణ రాష్ట్రం తో పాటు పరిసర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున పర్యాటకులు వచ్చారు. నాగార్జున సాగర్ నుంచి నందికొండ మీదుగా ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీ ప్రాంత అందాలను వీక్షించేలా లాంచీ ప్రయాణానికి పర్యాటక శాఖ శ్రీకారం చుట్టింది. మరొక మార్గంలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ సేవలను కూడా పర్యాటకాభివృద్ధి సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చింది. కొల్లాపూర్ మండలం సోమశిల తీరంలో 120 మంది ప్రయాణించేలా ఏసీ లాంచీని అధికారులు ప్రారంభించారు. అక్కణ్నుంచి శ్రీశైలం వరకు 120 కిలోమీటర్ల మేర 7 గంటలపాటు ఈ ప్రయాణం ఉంటుంది. లాంచీ ప్రయాణానికి పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1,600గా టికెట్ ధరలు నిర్ణయించారు. నాగార్జునసాగర్ డ్యాంలో నీటి మట్టం 575 అడుగులు ఉన్నంత వరకు, ప్రయాణికుల రద్దీని బట్టి శ్రీశైలానికి లాంచీలు నడపనున్నట్లు పర్యాటకాభివృద్ధి సంస్థ తెలిపింది. శ్రీశైలంలో రూమ్, ట్రాన్స్ పోర్ట్ వంటికి ఎవరికి వారే భరించాల్సి ఉంటుంది.



# ఇంపోర్టెడ్ మాల్ వ్యాఖ్యలను సమర్థించిన సంజయ్‌రౌత్



**ముంబై, నవంబర్ 2 (ఆర్ఎన్ఎ):** ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన పార్టీ ఎంపీ అరవింద్ సావంత్.. షిండే వర్గానికి చెందిన శివసేన నేత షైనా ఎన్‌సీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆమె ఇంపోర్టెడ్ మాల్ అంటూ ఆయన విమర్శించారు. ఎంపీ అరవింద్ చేసిన వ్యాఖ్యలను శివసేన నేత సంజయ్ రౌత్ సమర్థించారు. తమ పార్టీ ఎంపీని ఆయన డిఫెండ్ చేసుకున్నారు. తమ నేత ఎవరినీ అవమానించలేదని, అరవింద్ సావంత్ తమ సీనియర్ ఎంపీ అని, ముంబాదేవి స్థానానికి చెందిన బీజేపీ నేత షైనా ఎన్సీ బయటి వ్యక్తి అని, ఆమె ముమ్మాటికీ ఇంపోర్టెడ్ మాల్ అని రౌత్ అన్నారు. ఎంపీ అరవింద్ చేసిన వ్యాఖ్యల్లో.. మహిళలను అవమానించినట్లు లేదని ఆయన అన్నారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ గురించి మీరెటువంటి వ్యాఖ్యలు చేశారో గుర్తు లేదా అని రౌత్ విమర్శించారు. బయిటి వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేస్తే, వాళ్లు బయటి నుంచి వచ్చారనే చెబుతామన్నారు. దీంట్లో పెద్ద రాద్ధాంతం చేయాల్సిన అవసరం లేదన్నారు. ఎంపీ అరవింద్ సావంత్ చేసిన వ్యాఖ్యలను షైనా ఎన్సీ ఖండిరచారు. మాల్‌ను కాదు.. మహిళను అంటూ ఆమె పేర్కొన్నారు. సెక్షన్ 79, సెక్షన్ 356(2) కింద ముంబై పోలీసులు కేసు బుక్ చేశారు.

## ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ

**- శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు - నదీస్నానాలకు ప్రాధాన్యం**



**హైదరాబాద్, నవంబర్2(ఆర్ఎన్ఎ):** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. శనివారం నుంచి కార్తీక ప్రవేశంతో శైవాలయాలు కిటకిటలాడాయి. అలాగే నదీతీరాలు, సముద్ర తీరాల్లో పవిత్ర స్నానాలకు ప్రజలు చేరుకున్నారు. నదీతీర శైవ క్షేత్రాలు కార్తికమాసం శోభను సంతరించుకున్నాయి. కార్తికమాసం తొలిరోజు కావడంతో శనివారం తెల్లవారుజాము నుంచి మహిళలు, భక్తులు ఆలయాలకు పోటెత్తారు. మహాశివునికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ముక్కంటి సన్నిధిలో దీపాలు వెలిగిస్తున్నారు. భద్రాచలంలో పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు.. కార్తిక దీపాలు వదులుతున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వేములవాడలోని రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తిక వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వామివారి కల్యాణ మండపంలో కార్తిక పురాణ ప్రవచనం గావిస్తున్నారు. రాజన్న దర్శనానికి భక్తులు బారులు తీరారు. సాయంత్రం సామూహిక కార్తిక దీపోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గోదావరి, కృష్ణా తీరంలోని శైవాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వేకువజామునే స్వామివారిని దర్శించుకున్న భక్తులు, కార్తిక దీపాలు వెలిగించారు. కాగా, కార్తికమాసం సందర్భంగా భక్తుల కోసం పంచారామాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నది. వివిధ డిపోల నుంచి అన్నవరం, కాళేశ్వరం, శ్రీశైలం, అరుణాచలం, వేములవాడతోపాటు ప్రసిద్ధ శివాలయాలకు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటుచేసింది. శ్రీశైలం, శ్రీకాళహస్తి, అన్నవరం, పట్టిసీమ, ద్రాక్షారామం, సామర్లకోట తదితర క్షేత్రాల్లో భక్తులు ఉదయం నుంచే దర్శనాలకు వచ్చారు.

## స్కూల్‌పై తెగిపడ్డ హైటెన్షన్ వైర్లు

**- ఆందోళనకు దిగిన స్థానికులు**

**హైదరాబాద్, నవంబర్2 (ఆర్ఎన్ఎ):** ఖైరతాబాద్‌లోని శ్రీనగర్ కాలనీ సబ్ స్టేషన్ ముందు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎల్లారెడ్డిగూడెంలో హై టెన్షన్ కరెంటు వైర్లు ప్రభుత్వ స్కూల్‌పై తెగిపడ్డాయి. వైర్లు పడిన స్థలంలో విద్యార్థులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో జనవాసాల మధ్య నుంచి 34 కెవి హై టెన్షన్ లైన్ తొలగించాలని స్థానికులు ధర్నాకు దిగారు. శ్రీనగర్ కాలనీ సబ్ స్టేషన్ ముందు స్థానికులు ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. సోమాజిగూడ కాంగ్రెస్ కార్పొరేటర్ స్థానికులతో కలిసి ఆందోళనకు దిగారు.

## సీఎం రేవంత్ కుర్చీ గురించి కాదు
## పార్టీలో విభేదాలు పరిష్కరించుకోండి

**- ఏలేటికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన ఎంపి మల్లు రవి**



**హైదరాబాద్, నవంబర్2 (ఆర్ఎన్ఎ:** ఈ ఐదేళ్లు..మరో పదేళ్లు సిఎంగా రేవంత్ రెడ్డి ఉంటారని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. కొందరు తమ ప్రచారం కోసం లేనిపోని ప్రకటనలు చేస్తున్నారని భాజపా శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈసారి మాత్రమే కాదు.. మరో పదేళ్లపాటు సీఎంగా కొనసాగుతారని వెల్లడిరచారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై మహేశ్వర్ రెడ్డి మాట్లాడిన తీరు అతని రాజకీయ అజ్ఞానానికి పరాకాష్ఠ అని పేర్కొన్నారు. మహేశ్వర్ రెడ్డికి భాజపాలో పని ఏమీ లేక పగటి కలలు కంటూ ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేస్తున్నారంటూ.. మల్లు రవి ఓ ప్రకటనను విడుదల చేశారు. భాజపాలో రోజురోజుకూ ముదిరిపోతున్న విభేదాలు, వర్గపోరు నుంచి అందరి దృష్టిని మరల్చేందుకు ఇలాంటి జాతకాలు చెబుతున్నారని దుయ్యబట్టారు.

# బీసీ రిజర్వేషన్లు ఖరారు చేశాకే ఎన్నికలు

**- మాజీమంత్రి శ్రీనివాసగౌడ్ సూచన**

**హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ:** బిసి రిజర్వేషన్లు ఖరారు అయ్యాకనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్లపై చట్టం చేస్తే సహకరిస్తామన్నారు. చట్టం లేకుండా రిజర్వేషన్లు పెరగవని పేర్కొన్నారు. బిహార్, మహారాష్ట్రలో రిజర్వేషన్ల పెంపును కోర్టులు కొట్టేశాయని గుర్తుచేశారు. ప్లానింగ్ కమిషన్, బీసీ కమిషన్‌పై ప్రభుత్వం 2 జీవోలు మాత్రమే ఇచ్చిందని మాజీ మంత్రి, భారాస నేత శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'బీసీ కమిషన్ జిల్లాలకు పోతే ఎవరూ పట్టించుకోవడం లేదు. కమిషన్‌ను అవమానించిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దాన్ని నెరవేర్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

**హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ:** నగరంలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం చెందింది. తార్నాకలో ఆర్టీసీ బస్సు మహిళను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం ఈ ప్రమాదానికి కారణమైన కుషాయిగూడ డిపో ఆర్టీసీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉత్తర సెర్బియాలో ఘోర ప్రమాదం

**రైల్వే స్టేషన్ పైకప్పు కూలి 14 మంది మృతి**

న్యూఢల్లీ,నవంబర్2(ఆర్ఎన్ఎ: ఉత్తర సెర్బియాలో ఘోర ప్రమాదం జరిగింది. రైల్వే స్టేషన్ పైకప్పు కుప్పకూలిపోవడంతో 14 మంది మృతి చెందారు. శుక్రవారం నోవి సాడ్ రైల్వే స్టేషన్ కాంక్రీట్ పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ఘటనలో ఒక చిన్నారి, ఓ విదేశీయుడు సహా కనీసం 14 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. పలువురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది హుటాహుటినా సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో చాలా మంది శిథిలాల కింద చిక్కుకున్నారని.. వారిని రక్షించేందుకు రెస్క్యూ టీమ్ శ్రమిస్తున్నారని అధికారులు చెప్పారు. బయటకు తీసుకొచ్చిన పలువు క్షతగాత్రులను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనాస్థలంలో 80 మంది రెస్క్యూ వర్కర్లు శిథిలాలను తొలగిస్తున్నారని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని మంత్రి ఐవికా డాసిక్ వెల్లడిరచారు.

## తిరుమలకు పోటెత్తిన భక్తులు

**దర్శనానికి 24 గంటల సమయం**

**తిరుమల,నవంబర్2(ఆర్ఎన్ఎ:** తిరుమలకు మరోమారు భక్తులు పోటెత్తారు. దీపావళి పండుగ, వారాంతపు సెలవులు కలిసి రావడంతో శ్రీవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకున్నారు. శుక్రవారం సాయంత్రం నుంచి తిరుమలకు భక్తులు తాకిడి పెరగడంతో ఎలాంటి టోకెన్లు లేని సామాన్య భక్తులకు.. శ్రీవారిని దర్శించుకునేందుకు సుమారు 24 గంటల సమయం పడుతోందని సమాచారం. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లతో పాటు నారాయణగిరి ఉద్యానవనంలోని షెడ్లు అన్నీ పూర్తిగా నిండి.. వెలుపలకు వచ్చిన క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీకి అనుగుణంగా తితిదే అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. వెలుపల క్యూ లైన్‌లో ఉన్న భక్తులతో పాటు కంపార్ట్‌మెంట్లు, షెడ్లల్లో ఉన్న భక్తులకు నిర్విరామంగా అన్నపానీయాలను శ్రీవారి సేవకులు సరఫరా చేస్తున్నారు.



# పోలవరం ఎత్తు తగ్గించే కుట్రలు

**- కేంద్రం నిధులు డైవర్ట్ చేశారన్న అంబటి**
**- మాజీమంత్రి వ్యాఖ్యలపై భగ్గుమన్న నిమ్మల**
**- ఆధారాలు ఉంటే చూపాలని డిమాండ్**

**అమరావతి,నవంబర్2(ఆర్ఎన్ఎ :** కూటమి ప్రభుత్వం కుట్రతో ఏపీకి జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టు బలి కాబోతుందని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. చంద్రబాబు సీఎం అయ్యాక పోలవరానికి విఘాతం కలుగుతుందని, ఆ ప్రాజెక్టుకు ఉరి ఖాయమని అన్నారు. గతంలో చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్‌ను సరైన విధానంగా నిర్మించక పోలవరం పనులు పూర్తికాలేదని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పోలవరాన్ని గాడిలో పెట్టామని పేర్కొన్నారు. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి రావడంతో పోలవరాన్ని పాతర వేయనున్నాడని ఆరోపించారు. పక్క రాష్ట్రాలఒత్తిడితో పోలవరం ఎత్తు తగ్గిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రత్యేక హోదా కన్నా ప్రత్యేక ప్యాకేజీ ముఖ్యమని కేంద్రంతో ఒప్పందం చేసుకున్న చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును గంగలో కలుపనున్నారని విమర్శించారు. పోలవరానికి రూ. 12,157 కోట్లు కేంద్ర నిధుల విడుదలకు గత వైసీపీ ప్రభుత్వమే కారణమని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం విడుదల చేసిన అడ్వాన్స్ నిధులను డైవర్ట్ చేశారని ఆరోపించారు. వైసీపీ నేత మాజీ మంత్రి అంబటి రాంబాబుకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ట్విట్టర్‌లో కౌంటర్ ఇచ్చారు. అబద్దాలు ఆడడంలో అంబటిది అందె వేసిన చెయ్యి అంటూ విమర్శలు గుప్పించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించినట్లు ఆధారాలు ఉంటే చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. నిద్రపోయే వాణ్ణి లేపవచ్చు.. నిద్ర నటించే వాణ్ణి ఎవరు లేపగలరు? అంటూ సెటైర్లు వేశారు. అలాగే అంబటికి అన్నీ తెలుసని, అయినా వాళ్ల పార్టీ అధినేత మెప్పుకోసం ఆయన చెప్పిన అబద్దాలనే ఈయన పదేపదే చెబుతున్నారన్నారు. పోలవరం ఎత్తు తగ్గిస్తున్నట్లు అసలు విరీకు ఎవరు చెప్పారు? ఎప్పుడు చెప్పారు? విరీ దగ్గర ఆధారాలు ఉంటే చూపించండని అంబటిని మంత్రి నిమ్మల నిలదీశారు. మాకు తెలియకుండా విరీ వైయస్సార్ పార్టీకి, నేతలకు మాత్రమే పంపారా! పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45.72 విరీటర్లకు పెంచి పూర్తి చేస్తామని నేను చెబితే సరిపోదా.. ప్రధాని మోదీ, కేంద్ర జల శక్తి మంత్రితో చెప్పించాలని అనడానికి విరీకు అసలు సిగ్గుందా! అంటూ నిమ్మల ÷ర్ అయ్యారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ రెండు కూడా ఎన్డీఏ ప్రభుత్వాలేనని.. తమది డబల్ ఇంజిన్ సర్కార్ అని.. ఆ విషయం గుర్తేరిగి మాట్లాడండి అని మంత్రి నిమ్మల వైసీపీ నేత అంబటికి వార్నింగ్ ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలది ఒకటే మాట, ఒకటే బాట అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పోలవరం, అమరావతి రెండూ, రెండు కళ్ళు అని ప్రగతి, సంక్షేమం ఆయనకు సమప్రాధాన్యం అని చెప్పుకొచ్చారు. అందువల్ల పోలవరాన్ని సాంకేతిక సలహా మేరకు ముందుకు తీసుకువెళతామన్నారు. పోలవరం ప్రాజెక్టుపై మాకు 100కు 150 శాతం చిత్తశుద్ధి ఉందన్నారు. పోలవరం అవశ్యకత విరీకంటే మాకు బాగా తెలుసని.. ప్రాజెక్టు ఎత్తుని 41.15 విరీటర్లకు కుదించేలా చంద్రబాబు కేంద్రంతో రహస్య ఒప్పందం చేసుకుని ఆ విషయం గోప్యంగా ఉంచినట్టు అంబటి ఆరోపించడం చూస్తే ఆయన మానసిక పరిస్థితి విరీద డౌట్ వస్తుందని చురకలు వేశారు. అక్టోబర్ 9న ఇచ్చిన రూ. 2348 కోట్లు మళ్లించామనడం ఇదొక తప్పుడు ఆరోపణన్నారు. నిరూపించే దమ్ముందా విరీకు? అంటూ ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును నిర్దేశిత సాంకేతిక ప్రమాణాల మేరకు నిర్మించి తీరుతామన్నారు. ఆంధ్రుల అభిమానాన్ని శాశ్వతంగా చూరగొంటామని.. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటామని కామెంట్స్ చేశారు. విరీరు అబద్దాలు మానేయండి. డైవర్షన్ పాలిటిక్స్ మానుకోండి. విరీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా మసక బారిన విరీ పార్టీ బతికి బట్ట కట్టడం కష్టం అంటూ ఎద్దేవా చేశారు.

# పెరుగుతున్న వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి

**- రాయలసీమ జిల్లాలు విద్యుత్తు ప్రాజెక్టులకు అనుకూలం**
**- అనుయాయుల కోసం అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లు**
**- జగన్ సర్కార్ నిర్వాకంపై మండిపడ్డ మంత్రి గొట్టిపాటి**

**ఏలూరు,నవంబర్2(ఆర్ఎన్ఎ:** అనుయాయులకు మేలు చేయడం కోసం జగన్ ఎక్కువ ధరకు విద్యుత్తు కొనుగోలు చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. జగన్ చేసిన తప్పుల కారణంగా నేడు ప్రజలపై భారం పడుతుందన్నారు. ప్రతి ఏడాది విద్యుత్తు వినియోగం పెరుగుతోందని, దానికి అనుగుణంగా ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమ జిల్లాలు విద్యుత్తు ప్రాజెక్టులకు అనుకూలమని మంత్రి తెలిపారు. బయట నుంచి విద్యుత్తు కొనుగోలు చేయకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు మాత్రమే అయిందని, తక్కువ వ్యవధిలో అద్భుతాలు చేయలేమన్నారు. రాష్ట్రాన్ని ఐదేళ్లపాటు వైసీపీ నాశనం చేసిందని, జగన్ పాలనలో అభివృద్ధి కుంటిపడిరదన్నారు. రాష్ట్రంలో ఎక్కడా స్మార్ట్ విరీటర్లు పెట్టలేదని, కేవలం వైసీపీ తమ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికైనా వైసీపీ అసత్య ప్రచారాలను మానుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే పట్టభద్రుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న గొట్టిపాటి రవికుమార్ జిల్లాలో పార్టీ నేతలతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు నీటి సంఘాల ఎన్నికలు, సహకార సంఘాల ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఎన్నికల సన్నద్ధతపై సమావేశంలో చర్చించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హావిరీల అమలు దిశగా ముందుకెళ్తోందన్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఎలా ప్రజల్లోకి తీసుకెళ్లాలనేదానిపై చర్చించామన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వ నాశనమైందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు సమస్యలు ఉన్నాయని, అలాగే జిల్లాలో రోడ్ల సమస్య ఉందని ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. రానున్న రోజుల్లో రాజకీయంగా, అభివృద్ధి పరంగా ముందుకు వెళ్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రహదారుల మరమ్మతులు క్రమం తప్పకుండా చేయాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయ్యాయన్నారు. రాష్ట్రంలో రహదారుల నిర్వహణను గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రహదారుల నిర్మాణంతో పాటు రోడ్ల మరమ్మతులు చేయిస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను విధించిందని, తాము అధికారంలోకి రాగానే చెత్త పన్నును తొలగించామన్నారు. ట్రూ అప్ ఛార్జీల భారం ప్రజలపై మోపింది తాము కాదన్నారు. జగన్ ఆ భారం ప్రజలపై వేసి నెమ్మదిగా తప్పుకున్నారని మంత్రి విమర్శించారు.

# మెట్రో రెండు దశకు గ్రీన్ సిగ్నల్

**- పరిపాలనా అనుమతులు మంజూరు**

**హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ:** హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు మార్గం సుగమమైంది. రెండో దశ నిర్మాణానికి రాష్ట్రం ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది. ఈ రెండో దశలో 76.4 కిలోవిరీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణ పనులు చేపట్టేందుకు అనుమతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం జీవోను జారీ చేసింది. ఇందులో నాగోల్ నుంచి శంషాబాద్, ఎల్‌బి నగర్ నుంచి హయత్ నగర్, రాయదుర్గం నుంచి నియో పోలీస్, మియాపూర్ నుంచి పటాన్‌చెరు కారిడార్లు ఉన్నాయి. మెట్రో రెండో దశకు అంచనా వ్యయం రూ. 24,269 కోట్లు.గా ఉంటుందని భావిస్తున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 7, 313 కోట్లు. హైదరాబాద్ మెట్రో మొదటి దశలో మూడు కారిడార్లలో కలుపుకుని మొత్తం 69 కిలోవిరీటర్ల మేర నిర్మాణం జరిగింది. మొదటి దశ ప్రాజెక్టుకు రూ. 22 వేల కోట్లు ఖర్చైంది. హైదరాబాద్ మెట్రో ద్వారా ప్రస్తుతం రోజుకు దాదాపు 5 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. రెండో దశ కూడా అందుబాటులోకి వస్తే రోజుకు మరో 8 లక్షల మంది మెట్రోలో ప్రయాణించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రెండో దశ నిర్మాణ పనులు అయిదు కారిడార్లలో మొత్తం 76.4 కిలో విరీటర్ల మేర జరగనున్నాయి. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాటు పీపీపీ విధానంలో మెట్రో రెండో దశ పనులు జరగబోతున్నాయి. ఈ భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 30 శాతం అంటే రూ. 7, 313 కోట్లు. కేంద్ర ప్రభుత్వం వాటు 18 శాతం అంటే 4,230 కోట్లు. మిగిలిన 52 శాతం నిధులను రుణాలతో పాటు పీపీపీ విధానంలో సమకూర్చుతారు. అలాగే కొత్తగా నిర్మించబోయే ఫ్యూచర్ సిటీకి కూడా ఇందులో ప్రణాళిక చోటుచేసుకుంది.

# అధికారం అడ్డం పెట్టుకుని అక్రమాలు

- రాజభోగాల కోసం ప్యాలెస్‌ల నిర్మాణం
- పర్యవారణ విధ్వంసంతో రుషికొండలో ప్యాలెస్‌లు
- భోగ విలాసాల కోసం ప్రజాధనం దుర్వినియోగం
- జగన్ తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు



**విశాఖపట్టణం, నవంబర్2 (ఆర్ఎన్ఎ:** రుషికొండ నిర్మాణాలు చూస్తే గుండె చెదిరే నిజాలు వెలుగు చూస్తున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం అడ్డు పెట్టుకొని చేసే తప్పులకు ఇదో కేస్ స్టడీ అంటూ మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటివి సాధ్యమా అనిపించిందని.. కలలో కూడా ఊహించలేమన్నారు. ఇటువంటి నేరాలు చెయ్యాలంటే చాలా తెగించాలి.. ఒక వ్యక్తి విలాసాల కోసం ఇంత దారుణమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చాలా దేశాలు తిరిగానని, పాలకులను చూశాను కానీ ఒక సీఎం విలాసం కోసం పర్యావరణ విధ్వంసం చేసి ప్యాలెస్ నిర్మించుకోవడం చేయలేదన్నారు.

ఒక ముఖ్యమంత్రి విలాసం కోసం పర్యావరణాన్ని విధ్వంసం చేసి ప్యాలెస్ కట్టుకోవడం ఎక్కడా చూడలేదని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వం హయాంలో రుషికొండపై నిర్మించిన భవనాలను మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం చంద్రబాబు పరిశీలించారు. అనంతరం విరీడియాతో మాట్లాడారు. ఎవరూ కలలో కూడా ఊహించనిది జరిగింది. ఒక వ్యక్తి విలాస వంతమైన జీవితం కోసం ఏవిధంగా కార్యక్రమాలు చేస్తాడనేది ఇక్కడి భవనాలు చూశాకే తెలిసింది. గుండె చెదిరిపోయే నిజాలు బయటకు వస్తున్నాయి. గతంలో.. విరీడియా, ఇతరులు ఎంత ప్రయత్నించినా రుషికొండపై ఏం చేస్తున్నారో తెలియకుండా చేశారు. ఎన్జీటీ, హైకోర్టు, కేంద్ర ప్రభుత్వాన్ని మభ్యపెట్టారు. ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఏ విధంగా చేయగలరో అనే దానికి ఇక్కడి పరిస్థితి ఒక ఉదాహరణ. నేను, నా మిత్రుడు పవన్ కల్యాణ్ కూడా ఇక్కడకు రావాలని ప్రయత్నించాం. ఎవరినీ రానీయకుండా చేశారు. ఇవాళ ఇక్కడ ఏం జరిగిందో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది.. ఆ అధికారం ప్రజలే మాకు ఇచ్చారు. రుషికొండ బీచ్.. విశాఖలోనే అత్యంత అందమైన ప్రాంతం. భవనాల్లో ఎక్కడ కూర్చున్నా సముద్రం వ్యూ కనిపించేలా కట్టారు. పూర్వం రాజులు, చక్రవర్తులు కూడా ఇలాంటి భవనాలు నిర్మించుకోలేదని చంద్రబాబు అన్నారు. ఒక వ్యక్తి తన స్వార్థం కోసం ఇలాంటి పనులు చేశారు. ఇలాంటి విలాసవంతమైన భవనాలు నిర్మిస్తున్నారని ఊహించలేం. ప్రజాధనంతో ఇలాంటి భవనాలు కట్టుకోవడం దారుణం. ఈ భవనాలు చూసి ఆశ్చర్యం, ఉద్వేగం కలిగింది. బాత్ టబ్ కోసం రూ.36లక్షలు ఖర్చు చేశారు. ఫ్యాన్సీ ఫ్యాన్లు పెట్టారు. ఇలాంటి షాండ్లియర్లు కూడా నేనెక్కడా చూడలేదు. భవనాలకు మార్బుల్స్ విదేశాల నుంచి తీసుకొచ్చారు. చాలా దేశాలు తిరిగా.. ఎంతో మంది నేతలను చూశాను కానీ, ఎవరూ ఇలాంటి ప్యాలెస్‌లు కట్టుకోలేదు. దిల్లీ పెద్దలు కూడా విశాఖలోని నేవీ గెస్ట్‌హౌస్‌లోనే ఉన్నారు. పర్యాటకశాఖ కోసమే నిర్మించామని అనేకసార్లు చెప్పారు. పేదలను ఆదుకుంటామనేవారు ఇలాంటివి కట్టుకుంటారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు రూ.400 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. ఈ నిధులు ఖర్చు పెడితే రోడ్లపై గుంతలు పూడ్చటం పూర్తయ్యేది. ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో పనికివస్తారా? ప్రజలు ఆలోచించాలి. ఈ భవనాలు అందరికీ చూపిస్తాం. వీటిని దేనికి వాడుకోవాలో నాకు అర్థం కావడం లేదు. ఇక్కడ క్యాంప్ ఆఫీస్ కట్టడం ఏమిటో అర్థం కాలేదు. ప్రజలంటే ఎంతో కొంత భయం ఉంటే సమాధానం చెప్పాలి. ప్రజాధనం దోచుకుని గతంలో ఊరికొక ప్యాలెస్ కట్టుకున్నారు. అధికారంలో శాశ్వతంగా ఉంటాననే భ్రమలతో ఇలాంటివి కట్టారు. విశాఖ ప్రజలను మోసం చేసేందుకు ఇలాంటి తప్పుడు పనులు చేశారు' అని చంద్రబాబు విమర్శించారు.నిర్మాణ వ్యయం బిల్లులు అన్నీ ప్రజల ముందు పెడతామన్నారు. టబ్ కోసం 36లక్షలు, కమోడ్ కోసం 12లక్షలు ఖర్చు చేశారని చెప్పారు. 9.88ఎకరాల్లో ఏడు బ్లాకుల్లో విలాసవంతమైన భవనాలు నిర్మించారని చెప్పారు. 13వేల 543చదరపు విరీటర్ల నిర్మాణం జరిగిందన్నారు. అదిరిపోయే బిల్డింగ్‌లు నిర్మించి కొండను తొలిచేసి కొండ చరియలు విరిగిపడకుండా జపాన్ టెక్నాలజీ వాడారని వెల్లడిరచారు. వైట్ హౌస్, రాష్ట్ర పతి భవన్‌లో కూడా లేని కారిడార్లు నిర్మించారని చెప్పారు. చాలా దేశాలు తిరిగాను కానీ దొంగలకు ఇంత ఇన్నోవేషన్ ఎలా వచ్చిందా?అని ఆశ్చర్యం కలుగుతుందన్నారు. రుషికొండ విరీద విచారణ చేస్తే చాలా మంది ఉద్యోగాలకు ఇబ్బంది కలుగుతుందని చెప్పారు. జగన్ ఆంధ్రా ఎస్కో బార్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజాధనం అంటే లెక్క లేకుండా వ్యవహరించారన్నారు. సర్వే రాళ్లపై బొమ్మ కోసం 700కోట్లు పైగా ఖర్చు చేశారన్నారు. భోగ విలాసాల కోసం ప్రజాధనం దుర్వినియోగం జరిగిందన్నారు. రుషికొండ నిర్మాణాలపై చర్చ జరగాలని.. ప్రజలు కూడా దీనిపై అభిప్రాయం చెప్పొచ్చన్నారు. ఋషికొండను ఏం చెయ్యాలో తనకు అర్థం కావడం లేదన్నారు. రుషికొండలో ప్రజా ధనం దుర్వినియోగంపై వైసీపీ నాయకత్వం సమాధానం చెప్పాలన్నారు. విశాఖ రాజధాని పేరుతో మభ్య పెట్టి ప్రజలను మోసం చేసే ప్రయత్నం జరిగిందన్నారు. ఒక రాజకీయ నాయకుడు తప్పుడు పనులు చేసి ఎదురు దాడికి పాల్పడటానికి ఇది నిదర్శనమన్నారు. ప్రజా కోర్టులో రుషికొండలో జరిగిన నేరంపై చర్చ జరగాలన్నారు. ఇక్కడ విలాసవంతమైన భవనాలు చూసి మైండ్ బ్లాంక్ అయిందన్నారు. పర్యాటక శాఖకు కూడా రుషికొండ కాస్ట్లీ ఎ్గ÷ర్ అయ్యిందన్నారు. రుషికొండ కోసం ప్రజాస్వామ్యం భారీ మూల్యం చెల్లించిందన్నారు. రుషికొండ చర్చ అవసరం లేదు శిక్ష మిగిలింది.. అందులో ప్రభుత్వం వెయ్యాలిసింది.. ప్రజలు వెయ్యాలసినది మాత్రమే మిగిలి ఉన్నాయన్నారు. ప్రజా చ్కెతన్యం కోసం పోలవరం చూపించాం.. ప్రజాస్వామ్యంలో ఎవరిని నమ్మాలో.. ఎవరిని నమ్మకూడదో చూడాలంటే రుషికొండ రావాలన్నారు. రుషికొండ నిర్మాణ, నిర్వహణ వ్యయం భారీగా ఉందన్నారు. తాను ఓపెన్ మైండ్‌తో ఉన్నానన్నారు. రుషికొండ దగ్గర పరిశీలన కోసం వచ్చిన వాళ్ళ పై పెట్టిన కేసులు ఎత్తివేస్తామన్నారు.

# సీతారామ పూర్తికి పనిచేయండి

- ఇంజనీరింగ్ అధికారులకు మంత్రుల ఆదేశం

**హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ):** సీతారామ ఎత్తిపోతల పథకం పనులను త్రగా పూర్త ఇచేసేందుకు కృషి చేస్తున్నామని మంత్రులు తెలిపారు. పనుల పురోగతిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇంజినీరింగ్ అధికారులతో సవిరీక్ష నిర్వహించారు. వచ్చే ఆరు నెలలు చాలా కీలకమని, సత్తుపల్లి ట్రంక్ కెనాల్, యాతలకుంట వరకు పనులు పూర్తి చేస్తే.. వచ్చే పంటకాలానికి సాగు నీరందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి డిజైన్లు, టెండర్ల పక్రియ వెంటనే చేపట్టాల్సిందిగా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులు కానీ, పరిపాలనా అనుమతులు ఇచ్చే బాధ్యత తాను తీసుకొంటానని, అధికారులు త్వరితగతిన పనులు ఆరంభించాలని ఉత్తమ్ ఆదేశించారు. ప్రతీ 15 రోజులకు పనులపై సవిరీక్షించి, ఎప్పటికప్పుడు తనకు నివేదిక అందజేయాలని ఆదేశించారు.

## హైకోర్టు ఉత్తర్వుల మేరకే కులగణన

- కులగణనతో బీసీల్లో పెనుమార్పులు
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**కరీంనగర్,నవంబర్2(ఆర్ఎన్ఎ:** కులగణనతో బీసీల్లో పెనుమార్పులు రాబోతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌లో ఆయన విరీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హావిరీ, హైకోర్టు ఉత్తర్వుల మేరకే కులగణన చేస్తున్నామని చెప్పారు. స్థానిక సంస్థలు, ఇతర రంగాల రిజర్వేషన్లపై ఆలోచన చేస్తున్నామని, డిసెంబర్?లో సర్వే నివేదికను ప్రభుత్వం ముందు ఉంచుతామని తెలిపారు. కులగణనపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. బీసీ కమిషన్ ఏర్పాటును హైకోర్టు తప్పుబట్టలేదని.. డెడికేషన్ కమిటీ వేయాలని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సకల జనుల సర్వేను చేపట్టి కనీసం రిపోర్టును కూడా బయటపెట్టలేదని ఎద్దేవా చేశారు.హైకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో కులగణన జరుగుతోందని స్పష్టం చేశారు. సర్వే విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు, అయోమయం అక్కర్లేదని అన్నారు. అందరూ సర్వేకు సహకరించాలని పొన్నం పిలుపునిచ్చారు.

## కులగణనతో అన్ని వర్గాలకు న్యాయం

ఐదు, పదేళ్లకోమారు గణన అవసరం

ఎంపి గడ్డం వంశీకృష్ణ స్పష్టీకరణ

**మంచిర్యాల,నవంబర్2(ఆర్ఎన్ఎ:** కులగణనతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ప్రతి ఐదు, పదేండ్లకోసారి జనాభా, కుల గణన చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై వివిధ కుల సంఘాల నాయకులతో సవిరీక్ష నిర్వహించారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. 'రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టడం సంతోషకరం. ఆయా సామాజిక వర్గాల జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి పథకాలు అమలు చేయడానికి అవకాశం ఉంటుంది. తద్వారా బడుగు, బలహీన వర్గాలకు సమాన న్యాయం చేకూరుతుంది. రాష్ట్రంలో గత పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇయ్యలే. కులగణన కార్యక్రమాన్ని సక్సెస్ చేస్తే తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా మారుతుంది' అని తెలిపారు. కులగణన అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంచిర్యాల వెళ్తున్న ఎంపీ వంశీకృష్ణ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్?బీ గెస్ట్ హౌజ్ లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్?తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఎంపీని శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎంపీ కులగణనపై విరీడియాతో మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలని కులగణన చేపట్టడం జరిగిందన్నారు. దేశంలోనే కుల గణన చేపట్టిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఖ్యాతి గడిరచనుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మక్కా న్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల వారు అత్యున్నత స్థాయికి వెళ్లడానికి కుల గణన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు.

## ఉగ్రవాదులను ప్రాణాలతో పట్టుకోవాలి

వివాదంలో ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యలు

**శ్రీనగర్,నవంబర్2(ఆర్ఎన్ఎ:** నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధ్యక్షుడు, జమ్ము కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా వివాదంలో చిక్కుకున్నారు. ఉగ్రవాదుల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. ఉగ్రవాదులను అంతమొందించడానికి బదులుగా ప్రాణాలతో పట్టుకోవాలని ఆయన సూచించడం పెను దుమారం రేపింది. ఉగ్రవాదులను ప్రాణాలతో పట్టుకుంటే బుద్గామ్?లో జరిగిన కాల్పుల వెనుక ఉన్న మాస్టర్ మైండ్‌ను కనిపెట్టొచ్చని ఆయన సూచించారు. జమ్మూ కశ్మీర్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో భాగంగా ఈ ఉగ్ర కాల్పులు జరిగాయేమోనని అనుమానంగా ఉందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వలస కార్మికులపై జరిగిన ఈ కాల్పుల ఘటనపై విచారణ జరపాలని, టెర్రరిస్టులను ప్రాణాలతో పట్టుకుంటే ఈ ఉగ్రదాదుల వెనుక ఎవరున్నారో విచారణ జరిపి తెలుసుకోవచ్చని ఆయన చెప్పుకొచ్చారు. ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ఏద్కెనా ఏజెన్సీ ఈ కుయుక్తులకు పాల్పడుతుందేమోననే కోణంలో తామూ విచారణ చేస్తామని ఫరూక్ అబ్దుల్లా తెలిపారు. జమ్ము కశ్మీర్ లోని బుద్గామ్ జిల్లాలో యూపీకి చెందిన ఇద్దరు వలస కార్మికులు ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన సంగతి తెలిసిందే. కశ్మీర్ వ్యాలీలో అమాయకుల్కెన వలస కార్మికులపై గత రెండు వారాల్లో నాలుగు సార్లు ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. జమ్మూకాశ్మీర్?లోని గందర్ బాల్ జిల్లా గగాంగిర్ వద్ద టెర్రరిస్టులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు చనిపోయిన ఘటన ఉగ్రమూకల దుశ్చర్యకు అద్దం పట్టింది. మృతుల్లో ఒక డాక్టర్, ఐదుగురు వలస కార్మికులు ఉన్నారు. గుండ్ ప్రాంతంలో సొరంగాన్ని నిర్మించే పనిలో కార్మికులు ఉండగా టెర్రరిస్టులు కాల్పులు జరిపారు. ఈ అటాక్?లో ఇద్దరు స్పాట్?లోనే చనిపోగా, మరో ఐదుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

## కేరళ ఎక్స్‌ప్రెస్ ఢీకొని నలుగురు దుర్మరణం

**తిరువనంతపురం,నవంబర్2(ఆర్ఎన్ఎ):** కేరళ ఎక్స్‌ప్రెస్ ఢీకొని నలుగురు పారిశుధ్య కార్మికులు మృతి చెందారు. శనివారం(నవంబర్ 2) మధ్యాహ్నం 3:30 సమయంలో షోరనూర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులు షోరనూర్ వంతెన సమీపంలోని రైల్వే ట్రాక్‌పై చెత్తను తొలగిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. సిబ్బంది ట్రాక్‌కి ఇరువైపులా చెత్తను తొలగిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు రైల్వే అధికారులు తెలిపారు. శుభ్రపరుస్తున్న ట్రాక్‌పైనే రైలు వెళ్తుందని వారు ఊహించలేదని, ట్రైన్ వేగంగా దూసుకురావడంతో తప్పించుకోలేకపోయారని వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. వీరిని తమిళనాడులోని సేలంకు చెందినవారిగా గుర్తించారు. ఈ ఘటనలో ముగ్గురి మృతదేహాలు లభ్యం కాగా, నాలుగో వ్యక్తి మృతదేహం నదిలో పడిపోయింది. దాన్ని వెలికితీసేందుకు సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.

## కులగణనకు భారీగా కసరత్తు

**సమగ్ర వివరాలు సేకరణ దిశగా అడుగులు**

**ప్రజలు సహకరిస్తే సజావుగా సర్వే**

**హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ):** నవంబర్ 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బిసి కులగణన సర్వే ఈనెల 30వ తేదీలోపు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే 85 వేల మంది ఎన్యూమరేటర్లు ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించనున్నారు. ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌ను ప్రభుత్వం నియమించింది. ఇక గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు సైతం ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయులను కూడా ఈ సర్వేకు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాల వేళలు అయిపోయిన తరువాత ఒక్కో ఉపాధ్యాయుడు ప్రతిరోజు 5 నుంచి 7 ఇళ్లను సందర్శించనున్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో బాలుడు అనుమానాస్పద మృతి

**సంగారెడ్డి,నవంబర్2(ఆర్ఎన్ఎ):** జహీరాబాద్‌లోని ప్రైవేట్ పాఠశాలలో ఓ బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పాఠశాల వసతి గృహంలో బాలుడి (12) మృతదేహాన్ని గుర్తించారు. అతడి తల, పెదవులు, కనుబొమ్మలపై గాయాలున్నాయి. హాస్టల్‌లోని మంచంపై నుంచి పడి మృతి చెందాడని పాఠశాల యాజమాన్యం చెబుతోంది. జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యార్థి మృతిపై తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనల్లో విద్యార్థి సంఘాలు కూడా పాల్గొన్నాయి.

## కాంగ్రెస్‌తో జతకట్టడం బాలాసాహెబ్ ఆశయాలకు వ్యతిరేకం

**- అందుకే బిజెపితో కలసి ప్రయాణిస్తున్నాం**

**- ఉద్ధవ్ తీరుపై మండిపడ్డ ఏక్‌నాథ్ షిండే**

**ముంబయి,నవంబర్2 (ఆర్ఎన్ఎ) :** మహారాష్ట్రలో ఎన్నికల రాజకీయాలు వేడెక్కాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈక్రమంలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే, శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రేపై తీవ్ర విమర్శలు చేశారు. 'నేను మహావికాస్ అఘాడీ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండేవాణ్ణి. ఆ ప్రభుత్వం బాలాసాహెబ్ ఠాక్రే ఆశయాలకు విరుద్ధంగా పని చేస్తుంది. శివసేన, భాజపాలు సరైన మార్గంలోనే వెళుతున్నాయి. ఉద్ధవ్ ఠాక్రే ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసమే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నారు. ఇది బాలాసాహెబ్ ఎప్పుడూ కోరుకోలేదు. శివసేన కార్యకర్తలుగా పార్టీ క్రమశిక్షణను అనుసరిస్తూ.. మార్పు అవసరమని గ్రహించాం. అందులోభాగంగానే భాజపాతో పొత్తు పెట్టుకున్నాం. సీఎంగా ప్రజలకు సేవ చేయడం అంటే ఆఫీసులో ఉండి, ఫేస్‌బుక్ లైవ్‌లో ప్రభుత్వాన్ని నడపడం కాదు. ప్రజల మధ్యలో ఉండి పాలన చేయాలని ఉద్ధవ్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఎన్సీపీ నేత బాబా సిద్దిఖీ హత్యకు సంబంధించిన నిందితులను వదిలిపెట్టేది లేదని ఏక్‌నాథ్ శిండే పేర్కొన్నారు. 'శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఈ ఘటన చాలా దురదృష్టకరం. ఈ హత్యకు సంబంధించిన పలువురు నిందితులు ఇప్పటికే అరెస్ట్ అయ్యారు. ఇందులో భాగస్వాములైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది' అని తెలిపారు. ఇక, మొత్తం 288 స్థానాలకు ఈనెల 20న మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 23న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# కులగణన హామీని అమలు చేస్తున్నాం: ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల,నవంబర్2(ఆర్ఎన్ఎ):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులగనన చేపడుతామని హామీ మేరకు ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. మూడు నెలల్లో హై కోర్టు కులగణన నివేదిక సమర్పిస్తామని, అన్ని వర్గాలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలపై విరీ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన సమగ్ర కులగణన ఇంటింటి సర్వే అవగాహన సదస్సుకు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని, రాహుల్ గాంధీ పిలుపు మేరకు కులగణన గత ఎన్నికల్లో పిలుపునిచ్చారన్నారు. రాష్ట్రంలోని 80 వేల అధికారులతో సర్వే చేస్తున్నామని, 50 ప్రశ్నలతో ఒక్క అధికారికి 150 ఇళ్ల చొప్పున కేటాయిస్తున్నామన్నారు.

# కార్తీకంలో శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**- పౌర్ణమి సందర్భంగా అరుణాచాలనికి స్పెషల్ సర్వీస్**

**- ఆర్టీసీ ఎండి సజ్జనార్ వెల్లడి**

**హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ):** కార్తిక మాసంలో ప్రసిద్ధ శైవక్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. శ్రీశైలం, వేములవాడ, ధర్మపురి, కీసరగుట్ట తదితర దేవాలయాలకు హైదరాబాద్ నుంచి స్పెషల్ బస్సులను నడుపుతున్నామని పేర్కొన్నారు. ఆది, సోమవారాలు శైవక్షేత్రాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆర్టీసీ పనితీరు, కార్తికమాసం ఛాలెంజ్, శబరిమల ఆపరేషన్స్,



మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై హైదరాబాద్ బస్‌భవన్ నుంచి ఉన్నతాధికారుల

తో ఆయన దృశ్య మాధ్యమ సమీక్ష నిర్వహించారు. ఆర్టీసీకి కార్తిక మాసం, శబరిమల ఆపరేషన్స్ ఎంతో కీలకమని, భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. ఈ నెల 15న కార్తిక పౌర్ణమి నేపథ్యంలో తమిళనాడులోని అరుణాచలం వెళ్లే భక్తులకు ప్రత్యేక ప్యాకేజీ అందిస్తున్నామని సజ్జనార్ తెలిపారు. ఏపీలోని పంచారామ క్షేత్రాలకు ప్రతి సోమవారం ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను టిజిఎస్ఆర్టీసీ.ఇన్ వెబ్‌సైట్‌లో చేసుకోవాలని సూచించారు. మరిన్నీ వివరాలకు ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలన్నారు. బస్ ఆన్ కాంట్రాక్ట్ ఛార్జీలు తగ్గించినట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు.

# నిరాధార ఆరోపణలు ఖండిస్తున్నాం

**- కెనడా మంత్రి వ్యాఖ్యలపై భారత్ అసంతృప్తి**

**- విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్**

**న్యూఢిల్లీ, నవంబర్ 2 (ఆర్ఎన్ఎ):** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై కెనడా మంత్రి చేసిన వ్యాఖ్యలపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ వ్యాఖ్యలపై కెనడా హైకమిషన్ ప్రతినిధిని పిలిపించామని విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. కమిటీ ముందు హోంశాఖ మంత్రి షా గురించి కెనడా మంత్రి డేవిడ్ మారిసన్ చేసిన నిరాధారమైన ఆరోపణలను భారత ప్రభుత్వం తీవ్రంగా నిరసిస్తోందన్నారు. భారత్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు, ఇతర దేశాలను ప్రభావితం చేసే వ్యూహంలో భాగంగా కెనడా ఉన్నతాధికారులు ఉద్దేశపూర్వకంగానే అంతర్జాతీయ మీడియాకు లీక్ ఇస్తున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారహిత చర్యలు ద్వైపాక్షిక సంబంధాలపై తీవ్ర పరిణామాలను కలిగిస్తాయని హెచ్చరించారు. ఇటీవల కెనడా ఖలిస్థానీ ఉగ్రవాది హత్యకుట్రలో భారత కేంద్ర మంత్రి అమిత్ షా పేరును ప్రస్తావించింది. ఆ దేశ విదేశాంగ వ్యవహారాల డిప్యూటీ మినిస్టర్ డేవిడ్ మారిసన్ లీకుల ఆధారంగా ది వాషింగ్టన్ పోస్ట్ పత్రిక కథనం ప్రచురించింది. లీకులను తాను చేసినట్లుగా మారిసన్ అంగీకరించారు. ఈ కుట్ర వెనుక అమిత్ షా హస్తమున్నదని తానే వాషింగ్టన్ పోస్టుకు చెప్పానని కెనడా పార్లమెంటరీ ప్యానెల్ ఎదుట డేవిడ్ మారిసన్ అంగీకరించారు. ఆ పత్రిక జర్నలిస్టు తనకు కాల్ చేసి ఆ కుట్ర వెనుక ఉన్నది ఆయనే (అమిత్ షా) నా అని అడిగారని.. ఔనని చెప్పినట్లు వివరించారు. భారత అధికారులు, అమిత్ షా ప్రమేయం ఉన్నదని కెనడా అధికారులు చెప్పారంటూ ఇటీవల వాషింగ్టన్ పోస్ట్ పత్రిక ఇటీవల ఓ కథనం ప్రచురించింది. అయితే, కెనడా అధికారులు మాత్రం ఇందుకు ఆధారాలు చూపడంలో విఫలమయ్యారు. ఈ వ్యవహారంపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏవీ

**- సన్నవడ్లకే బోనస్ ఇస్తామనడం సరికాదు**

**- బీజేపీ నేత యెండల లక్ష్మీ నారాయణ**

**హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ):** రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడు అధికారంలోకి వచ్చినాక కేవలం సన్నవడ్లకే బోనస్ ఇస్తామంటోందని బీజేపీ నేత యెండల లక్ష్మీ నారాయణ అన్నారు. నాంపల్లిలోని బీజేపీ ఆఫీస్ లో మాట్లాడుతూ.. 'ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. మిల్లర్స్ బ్యాంక్ గ్యారెంటీలతో కొనుగోలు చేపిస్తామన్నారు. ఆ పక్రియ జరగాలి అంటే నెల రోజులు పడుతుంది. అప్పటి లోపు రైతులు ఎంతోకొంతకు అమ్ముకుంటారు. కాంగ్రెస్ నేతలు ఎప్పుడు ఏదో అంశంతో సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు. ఇప్పుడు మూసిలో భారీ గాంధీ విగ్రహం పెడుతాం అంటున్నారు.పెడితే పెట్టారు కానీ .. రైతులు మాత్రం మావడ్లు కొనుగోలు చేయండి అంటున్నారు' అని లక్ష్మీ నారాయణ అన్నారు. ఇక పార్టీ రాజ్యాంగం ప్రకారం ఎన్నికల నిర్వహణ పక్రియ ఉంటదని యెండల లక్ష్మీ నారాయణ తెలిపారు. ఈ నెల 7వ తేదీన సంస్థాగత ఎన్నికల నిర్వహణపై వర్క్ షాప్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరవుతారని వివరించారు. సంస్థాగత ఎన్నికలు కలిగిన



అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ బీజేపీ అని చెప్పారు. పోలింగ్ బూత్ నుండి మొదలు పెట్టి మండల, జిల్లా, రాష్ట్ర ఆతరువాత జాతీయ స్థాయి వరకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని, బీజేపీ జాతీయ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా లక్ష్మణ్ ఉన్నారని వెల్లడించారు. సంస్థాగతంగా 33 జిల్లాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల అధికారులను నియమించామని వివరించారు. ఈనెల 8 , 10 వ తేదీల్లో జిల్లా వర్క్‌షాప్ లు, 11 నుండి 14 వరకు మండల ఎన్నికల వర్క్‌షాప్ లు ఉంటాయన్నారు..

# కెనడా హైకమిషన్ ప్రతినిధిని పిలిపించిన భారత్..

## అమిత్ షాపై ఆరోపణలపై అసంతృప్తి..

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై కెనడా మంత్రి చేసిన వ్యాఖ్యలపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ వ్యాఖ్యలపై కెనడా హైకమిషన్ ప్రతినిధిని పిలిపించామని విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. కమిటీ ముందు హోంశాఖ మంత్రి షా గురించి కెనడా మంత్రి డేవిడ్ మారిసన్ చేసిన నిరాధారమైన ఆరోపణలను భారత ప్రభుత్వం తీవ్రంగా నిరసిస్తోందన్నారు. భారత్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు, ఇతర దేశాలను ప్రభావితం చేసే వ్యూహంలో భాగంగా కెనడా ఉన్నతాధికారులు ఉద్దేశపూర్వకంగానే అంతర్జాతీయ మీడియాకు లీక్ ఇస్తున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారహిత చర్యలు ద్వైపాక్షిక సంబంధాలపై తీవ్ర



పరిణామాలను కలిగిస్తాయని హెచ్చరించారు.

ఇటీవల కెనడా ఖలిస్తానీ ఉగ్రవాది హత్యకుట్రలో భారత కేంద్ర మంత్రి అమిత్ షా పేరును ప్రస్తావించింది. ఆ దేశ విదేశాంగ వ్యవహారాల డిప్యూటీ మినిస్టర్ డేవిడ్ మారిసన్ లీకుల ఆధారంగా ది వాషింగ్టన్ పోస్ట్ పత్రిక కథనం ప్రచురించింది. లీకులను తాను చేసినట్లుగా మారిసన్ అంగీకరించారు. ఈ కుట్ర వెనుక అమిత్ షా హస్తమున్నదని తానే వాషింగ్టన్ పోస్టుకు చెప్పానని కెనడా పార్లమెంటరీ ప్యానెల్ ఎదుట డేవిడ్ మారిసన్ అంగీకరించారు. ఆ పత్రిక జర్నలిస్టు తనకు కాల్ చేసి ఆ కుట్ర వెనుక ఉన్నది ఆయనే (అమిత్ షా) నా అని అడిగారని.. ఔనని చెప్పినట్లు వివరించారు. భారత అధికారులు, అమిత్ షా ప్రమేయం ఉన్నదని కెనడా అధికారులు చెప్పారంటూ ఇటీవల వాషింగ్టన్ పోస్ట్ పత్రిక ఇటీవల ఓ కథనం ప్రచురించింది. అయితే, కెనడా అధికారులు మాత్రం ఇందుకు ఆధారాలు చూపడంలో విఫలమయ్యారు. ఈ వ్యవహారంపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# శ్రీశైలంలో శివ చతుసప్తహ భజనలు ప్రారంభం





ద్వాదశ జ్యోతిర్లింగమైన శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని కార్తీక మాస శివ చతుసప్తాహ భజనలను ఈవో చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. లోక కళ్యాణం కోసం ప్రతి సంవత్సరం శ్రావణ, కార్తీక మాసంలో శివ చతుసప్తాహ భజనలను నిర్వహిస్తోంది. పవిత్ర అఖండ భజనలను కార్తీక మాసాంతం నిర్వహించనున్నారు.

ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అర్చక స్వాములు సంకల్పాన్ని పఠించి భజనలు నిర్విఘ్నంగా జరిగేందుకు గణపతి పూజ జరిపించారు. అనంతరం చండీశ్వర స్వామికి విశేష పూజలు జరిపించి శివ ప్రణవ పంచాక్షరి నామ భజనలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్నూలుకు చెందిన రెండు భజన బృందాలు, కర్ణాటకకు చెందిన నాలుగు భజన బృందాలకు అవకాశం కల్పించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

శ్రీశైల దేవస్థానానికి పచ్చళ్ల విరాళం

శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు సుమారు 2000 కేజీల పచ్చళ్లు విరాళం అందజేశారు. ఇబ్రహీంపట్నానికి చెందిన ఎస్ సత్యనారాయణ, బెంగుళూరుకు చెందిన సుదర్శన్ చైతన్య లు పచ్చళ్లను ఈవో చంద్రశేఖర్ రెడ్డి కి విరాళంగా ఇచ్చారు. శనివారం అన్నదాన భవనంలో మూడు లక్షల విలువ గల మామిడి నిమ్మకాయ పచ్చళ్ళను అందించారు. ఈ పచ్చళ్లను అన్న ప్రసాద విత్తనాలు భక్తులకు వడ్డించాలని దాతలు కోరారు.

# సాగర్ టు శ్రీశైలం.. కృష్ణమ్మ ఒడిలో పడవ ప్రయాణం షురూ




తెలంగాణ టూరిజం సంస్థ ఆధ్వర్యంలో కృష్ణమ్మ ఒడిలో పడవ ప్రయాణాన్ని శనివారం ప్రారంభించారు. రివర్ కమ్ క్రూజ్ పేరుతో శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ లాంచ్.. 80 మంది పర్యాటకులతో నాగార్జున సాగర్ నుంచి బయల్దేరి సాయంత్రం 5 గంటలకు శ్రీశైలం లింగాలగట్టుకు చేరుకుంది. రివర్ కమ్ క్రూజ్ పేరుతో ప్రతిరోజు ఉదయం సాగర్ నుంచి బయల్దేరి సాయంత్రం శ్రీశైలం వచ్చిన లాంచ్.. మరుసటి రోజు శ్రీశైలం నుంచి సాగర్‌కు తిరుగు ప్రయాణం అవుతుందని టూరిజం అధికారులు తెలిపారు. నల్లమల ప్రకృతి అందాలను వీక్షిస్తూ కృష్ణానదిపై పడవ ప్రయాణం చాలా ఆహ్లాదకరంగా ఉందని పర్యాటకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా పర్యాటక సంస్థవారు లాంచ్ టికెట్‌తోపాటు సకల సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ శ్రీశైల క్షేత్రంలో వసతి, స్వామిఅమ్మవార్ల దర్శనం కూడా కల్పించే ఏర్పాటు చేయాలని యాత్రికులు కోరుకుంటున్నారు.

# శ్రీశైల యాత్రికులతో స్నేహపూర్వకంగా మెలగాలి.. ఆత్మకూరు డీఎస్పీ రామాంజీ నాయక్



శ్రీశైల మహా క్షేత్రంలో వైభవంగా జరిగే కార్తీక మాసోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులతో స్నేహపూర్వకంగా మెలగాలని పోలీసు అధికారులు, ఇతర సిబ్బందికి ఆత్మకూరు డీఎస్పీ ఆర్ రామాంజీ నాయక్ హితవు చెప్పారు. యాత్రికులకు దిశానిర్దేశం చేయాలని తెలిపారు. కార్తీక మాసాంతం క్షేత్ర పరిధిలో పలు కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు అధిగమించేందుకు వీలుగా షిఫ్టుల వారీగా అంకిత భావంతో విధులు నిర్వహించాలని చెప్పారు.ప్రధానంగా సమస్యాత్మకమైన శివసదన్ గేటు వద్ద అధికంగా బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు రామాంజీ నాయక్ సూచించారు. అదే విధంగా పార్కింగ్ స్థలాలకు వెళ్లే మార్గాలు, లడ్డూ ప్రసాద విక్రయశాల, కళ్యాణకట్ట, పాతాళగంగ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాల్సిందిగా చెప్పారు. దేవస్థానం అధికారులతో మమేకమై ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మాసోత్సవాలు పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా విధులు నిర్వహించాలని కోరారు. మాసాంతం బందోబస్తు కోసం సుమారు 300 మంది పోలీసు అధికారులు సిబ్బంది ప్రత్యేక విధుల్లో హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

# కార్తీకమాసోత్సవాలను పరిశీలించిన ఇంచార్జి ఈవో



కార్తీకమాసోత్సవాల సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో చేసిన ఏర్పాట్లను ఇంచార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. క్షేత్ర పరిధిలోని



ఆలయ మాడవీధులు, ఆలయపుష్కరిణి, అన్నప్రసాద వితరణ, పాతాళగంగ, పార్కింగ్ ప్రదేశాలను సందర్శించి ఆయా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంఛార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆలయ ఉత్తరమాడవీధి, గంగాధర మండపం ఎదురుగా భక్తులు కార్తీక దీపాలను వెలిగించుకునేందుకు ఆయా ఏర్పాట్లన్నీ పకడ్బందీగా ఉండాలని సూచించారు. దీపారాధన ఏర్పాట్లను సంబంధిత విభాగాధిపతులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. అనంతరం పుష్కరిణి హారతి కార్యక్రమాలకు చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాలను నిర్వహింపజేయాలని అధికారులకు ఇంచార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. లక్షదీపోత్సవానికి వీలుగా పుష్కరిణి పరిసరాలలో ప్రమిదలను క్రమపద్ధతిలో ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా తగినంత మేరకు లైటింగ్ ఏర్పాట్లు ఉండాలన్నారు. విద్యుద్దీపాలంకరణ కూడా ఆకర్షణీయంగా ఉండాలన్నారు.

లక్షదీపోత్సవం నిర్వహించే రోజుల్లో పుష్కరిణి వద్ద సంప్రదాయబద్దంగా పుష్పాలంకరణ చేయాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు. అనంతరం పాతాళగంగ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. పాతాళగంగ పరిసరాలను, పాతాళగంగ మెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తుండాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ప్రమాదాలను నిరోధించేందుకు పాతాళగంగ నీటిమట్టం వద్ద ఏర్పాటు చేసిన బ్యారికేడింగులు దృఢంగా ఉండేటట్లుగా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. అనంతరం పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.

## ఆ డ్రెస్ చూసి అవాక్కయ్యా..

### మరీ అసభ్యకరంగా ఉండొద్దని కోరా: నోరా ఫతేహి



1999లో వచ్చిన 'దిల్బర్ దిల్బర్' పాటకున్న క్రేజే వేరు. మిస్ యూనివర్స్ సుస్మితా సేన్ ఆడిపాడిన ఈ పాటకు ఫిదా అవ్వని నాటితరం కుర్రకారు లేరు. అయితే.. 2018లో 'సత్యమేవ జయతే' సినిమా కోసం ఈ పాటను రీమిక్స్ చేశారు. ఇందులో బాలీవుడ్ ఐటమ్ గర్ల్ నోరా ఫతేహి వేసిన స్టెప్పులకు నేటితరం కుర్రాళ్లు నోరెళ్లబెట్టారు. అయితే.. ఈ పాట కోసం తాను ధరించాల్సిన డ్రెస్ మరీ పొట్టిగా ఉండటంతో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిందట నోరా.

తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో నాటి సంగతులను చెప్పుకొచ్చింది. 'దిల్బర్ దిల్బర్' పాట రీమిక్స్ అనగానే నోరా ఎగిరి గంతేసిందట. దీన్ని మామూలు ఐటం సాంగ్స్‌లా కాకుండా.. ప్రత్యేకంగా చేయాలనుకున్నదట. ఆమాటే ఆ చిత్ర నిర్వాహకులతోనూ చెప్పిందట. కానీ, అప్పుడు వాళ్లు ఇచ్చిన కాస్ట్యూమ్స్ చూసి ఒక్కసారిగా అవాక్కయ్యిందట. "వాళ్లిచ్చిన జాకెట్ చాలా చిన్నగా ఉంది. నాకు ఏమాత్రం నచ్చలేదు. నన్ను మరీ అంత సెక్సువలైజ్ చేసి చూపించకండని వారికి చెప్పాను.

చేసేది సెక్సీ సాంగే అయినా.. మరీ అసభ్యకరంగా ఉండొద్దని కోరాను. ఇంత చిన్న బట్టలు వేసుకోలేను.. ఇంకేమైనా ఇవ్వండని అడిగాను. తర్వాతి రోజు మరో బ్లౌజ్ రెడీ చేశారు. అది కూడా చిన్నగానే అనిపించొచ్చు. కానీ, ముందు ఇచ్చినదాని కంటే అది ఎంతో మెరుగ్గానే ఉంది!" అని నోరా ఫతేహి చెప్పుకొచ్చింది. తనకు ఏమాత్రం ఇష్టం లేకున్నా.. తానేంటో నిరూపించుకోవాలనే ఆ సాంగ్‌లో నటించానని చెబుతున్నది నోరా. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. కెనడాకు చెందిన ఈ యాక్టర్ కమ్ డ్యాన్సర్.. తన అందం, నృత్యంతో అభిమానులను అలరిస్తున్నది. బాహుబలి–1లోనూ 'మనోహరా..' పాటలో మెరిసి.. తెలుగువారికి పరిచయమైంది. ప్రస్తుతం వరుణ్ తేజ్ హీరోగా వస్తున్న 'మట్కా'లోనూ నటిస్తున్నది.

## 1500 కోట్ల మైళ్ల దూరంలో వోయేజర్-1.. ఆ స్పేస్‌క్రాఫ్ట్‌తో నాసా రీకాంటాక్ట్



47 ఏళ్ల తర్వాత వోయేజర్ స్పేస్‌క్రాఫ్ట్‌లోని రెండో రేడియో ట్రాన్స్‌మిటర్ రియాక్ట్ అయ్యింది. ఆ స్పేస్‌క్రాఫ్ట్ ఇప్పుడు భూమికి సుమారు 1500 కోట్ల మైళ్ల దూరంలో ఉన్నది. 1500 కోట్ల మైళ్ల దూరంలో వోయేజర్–1.. ఆ స్పేస్‌క్రాఫ్ట్‌తో నాసా రీకాంటాక్ట్న్యూఢిల్లీ: వోయేజర్–1 స్పేస్‌క్రాఫ్ట్‌లో ఉన్న రేడియో ట్రాన్స్‌మిటర్ 47 ఏళ్ల తర్వాత రియాక్ట్ అయ్యింది. ఆ స్పేస్‌క్రాఫ్ట్ ఇప్పుడు భూమికి సుమారు 1500 కోట్ల మైళ్ల దూరంలో ఉన్నది. అక్టోబర్ 16వ తేదీన ఆ స్పేస్‌క్రాఫ్ట్‌కు పంపిన కమ్యూనికేషన్ సిగ్నల్ కు రిప్లై రాలేదు. దీంతో నాసా శాస్త్రవేత్తలు ఆ అంతరిక్షనౌకతో మళ్లీ కాంటాక్ట్ అయ్యారు. 1981లో ఉన్న టెక్నాలజీ ఆధారంగా తయారు చేసిన రేడియో ట్రాన్స్‌మిటర్లు ఆ స్పేస్‌క్రాఫ్ట్‌లో ఉన్నాయి. కాలిఫోర్నియాలో ఉన్న జెట్ ప్రొపల్షన్ ల్యాబరేటరీ లోని శాస్త్రవేత్తలు.. అక్టోబర్ 24వ తేదీన మళ్లీ ఆ స్పేస్‌క్రాఫ్ట్‌తో కాంటాక్టులోకి వచ్చారు.

ట్రాన్స్‌మిటర్లలో లోపం తలెత్తడంతో అక్టోబర్ 16వ తేదీన కమ్యూనికేషన్ అంతరాయం ఏర్పడింది. భూమి నుంచి వొయేజర్ లేదా వొయేజర్ నుంచి భూమికి సిగ్నల్ అందాలంటే సుమారు 23 గంటల సమయం పడుతుంది. అయితే 16వ తేదీన పంపిన సిగ్నల్‌కు 18వ తేదీన రెస్పాన్స్ వచ్చింది. దీంతో అది ఆలస్యంగా స్పందించినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. వోయేజర్‌లో ఉన్న ప్రొటెక్షన్ సిస్టమ్ వల్ల రెండో ట్రాన్స్‌మిటర్ ఆన్ అయినట్లు శాస్త్రవేత్తలు నిర్ధారణకు వచ్చారు. వొయేజర్1లో రెండు రేడియో ట్రాన్స్‌మిటర్లు ఉన్నాయి. ఎక్స్ బ్యాండ్ అనే ట్రాన్స్‌మిటర్‌ను మాత్రమే చాన్నాళ్లుగా వాడుతున్నారు. ఎస్ బ్యాండ్ అనే మరో ట్రాన్స్‌మిటర్.. 1981 నుంచి వాడలేదు. అయితే ఇప్పుడు ఆ ఎస్ బ్యాండ్ ట్రాన్స్‌మిటర్ ఆన్ అయినట్లు గుర్తించారు. వోయేజర్ 1 ప్రస్తుతం హీలియోస్పియర్‌ను దాటేసింది.

# హమాస్‌కు కోలుకోలేని దెబ్బ..

## ఐడీఎఫ్ దాడుల్లో పొలిటికల్ బ్యూరో చీఫ్ హతం



ఇజ్రాయెల్‌తో యుద్ధంలో హమాస్‌కు దెబ్బమీద దెబ్బ పడుతోంది. ఇప్పటికే ఆ సంస్థ చీఫ్ యహ్యా సిన్వార్‌ను ఇజ్రాయెల్ దళాలు అంతమొందించిన విషయం తెలిసిందే. తాజాగా ఆ సంస్థ పొలిటికల్ బ్యూరో చీఫ్ ఇజ్ అల్–దిన్ కసబ్‌ను కూడా ఐడీఎఫ్ హతమార్చింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తాజాగా ధ్రువీకరించింది.

హమాస్ పొలిటికల్ బ్యూరోలో నేషనల్ రిలేషన్స్ హెడ్‌గా కసబ్ వ్యవహరిస్తున్నట్లు ఐడీఎఫ్ తెలిపింది. తాము జరిపిన వైమానికి దాడుల్లో కసబ్‌తోపాటు ఆయన సహాయకుడు అయ్‌మన్ అయేష్ కూడా హతమైనట్టు పేర్కొంది. మరోవైపు కసబ్ మృతిని హమాస్ కూడా ధ్రువీకరించింది. ఆయనతోపాటు మరో అధికారి కూడా మరణించినట్టు తెలిపింది. అయితే, ఐడీఎఫ్ చెబుతున్నట్టు కసబ్ హమాస్‌లో అత్యధిక ర్యాంకులో లేడని.. స్థానిక గ్రూపు అధికారి మాత్రమేనని స్పష్టం చేసింది.

తూర్పు లెబనాన్‌పై ఇజ్రాయెల్ ఎయిర్ స్ట్రైక్స్.. 52 మంది దుర్మణం

ఇజ్రాయెల్–హెజ్బొల్లాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో తూర్పు లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుపడింది. లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ వైమానిక దాడుల్లో 52 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 72 మంది గాయపడ్డారు. లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది.

మరోవైపు హెజ్బొల్లా బలగాలు కూడా ఇజ్రాయెల్‌పై రాకెట్ దాడులు చేశాయి. ఈ దాడుల్లో దాదాపు 11 మంది గాయపడినట్లు వార్తా సంస్థలు వెల్లడించాయి. రెండేళ్ల క్రితం హమాస్, ఇజ్రాయెల్ మధ్య మొదలైన పోరులో హెజ్బొల్లా తలదూర్చింది. హమాస్‌కు మద్దతుగా హెజ్బొల్లా కూడా ఇజ్రాయెల్‌పై దాడులకు పాల్పడటంతో.. ఇజ్రాయెల్ అటు గాజాలోని హమాస్‌తోపాటు, లెబనాన్‌లోని హెజ్బొల్లాతో యుద్ధం చేస్తోంది.

# కమలా హారిస్ గెలుపుకై.. తమిళనాడులోని పూర్వీకుల గ్రామంలో పూజలు



కమలా హారిస్ గెలుపుకై.. తమిళనాడులోని పూర్వీకుల అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికల హడావుడి మొదలైంది. నవంబర్ 5న ప్రధాన ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బరిలోకి దిగారు. ఇరువురూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గెలుపే లక్ష్యంగా ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఇక ఇప్పటి వరకూ వెలవడిన ఎన్నికల సర్వేల్లో కమలా హారిస్ గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తేలింది.

ఈ నేపథ్యంలో అమెరికాకు దాదాపు 14 వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న తులసేంద్రపురం అనే మారుమూల గ్రామంలో యూఎస్ ఎన్నికల కోలాహలం నెలకొంది. ఈ గ్రామం తమిళనాడులోని తిరువరూర్ జిల్లాలో ఉంది. ఇది హారిస్ పూర్వీకుల గ్రామం. అందుకే ఈ ఎన్నికల్లో కమలా హారిస్‌కు మద్దతు తెలుపుతూ గ్రామస్థులు పోస్టర్లు ఏర్పాటు చేశారు. గ్రామ వీధులు, ప్రధాన కూడళ్ల వద్ద భారీగా కమలా హారిస్‌కు మద్దతుగా పోస్టర్లు పెట్టారు. అంతేకాదు.. స్థానికంగా ఉన్న ఆలయాల్లో పూజా కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టారు. అమెరికా ఎన్నికల వేళ.. ప్రస్తుతం ఈ గ్రామం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోంది.

కమలా హారిస్ తల్లి పేరు శ్యామల. 19 ఏండ్ల వయసులో ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లింది. ఆ రోజుల్లో ఆ కుటుంబానికి అమెరికాలో తెలిసిన వాళ్లు కానీ, సాయం చేస్తామన్న వాళ్లూ కానీ ఎవరూ లేరు. న్యూఢిల్లీలోని లేడీ ఇర్విన్ కళాశాలలో హొమ్‌సైన్స్ చదువుతూ ఇంట్లో ఎవరికీ తెలియకుండా శ్యామల అమెరికాలో పై చదువుకు దరఖాస్తు చేసింది. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో సీటు వచ్చింది. స్కాలర్‌షిప్ వచ్చింది. శ్యామల వాళ్ల నాన్న సెంట్రల్ సెక్రటేరియట్ ఉద్యోగి. తండ్రి అంగీకారంతో తమిళనాడు నుంచి అమెరికా బయలుదేరింది శ్యామల. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో ఎండోక్రైనాలజీలో పీహెచ్‌డీ పట్టా సాధించింది. అక్కడే (బ్రిటిష్) జమైకా నుంచి అమెరికా వచ్చిన ఎకనామిక్స్ విద్యార్థి డొనాల్డ్ జె. హారిస్ ఆమెకు పరిచయం అయ్యాడు. ఆ తర్వాత వాళ్లిద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇల్లినాయిస్ యూనివర్సిటీలో ఇద్దరూ ఉద్యోగాల్లో చేరారు. ఆ తర్వాత వేర్వేరు విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగాలు చేస్తూ ప్రయాణాలు చేశారు. ఈ దంపతులకు రెండో సంతానంగా కమలా హారిస్ పుట్టింది. అమెరికాలో పెరిగినా అమ్మమ్మ ఊరైన మద్రాస్‌తో హారిస్‌కు అనుబంధం ఉంది. చాలాసార్లు ఇక్కడికి వచ్చింది.

న్యాయం కోసం.. న్యాయం వైపు కమల చిన్నప్పటినుంచి చదువుల్లో చురుకు. హొవార్డ్ యూనివర్సిటీ, కాలిఫోర్నియా యూనివర్సిటీ, హాస్టింగ్ కాలేజ్ ఆఫ్ లా విద్యాసంస్థల్లో ఉన్నత విద్య అభ్యసించింది. న్యాయశాస్త్ర విద్య పూర్తయ్యాక అలమెడా కౌంటీకి జిల్లా అటార్నీ అధికారిగా ఉద్యోగ జీవితం ప్రారంభించింది. ఆ తర్వాత శాన్‌ఫ్రాన్సిస్కో నగర అటార్నీగా పదోన్నతి పొందింది. అమెరికా సుప్రీంకోర్టులోనూ ఉద్యోగిగా పనిచేసింది. కొన్నాళ్ల తర్వాత.. అటార్నీ జనరల్ ఆఫ్ కాలిఫోర్నియాగా ఎన్నికైంది.

2014లో మరోసారి అదే పదవికి ఎన్నికైంది. 2021లో అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయానికి అమెరికాలో నల్లజాతి ప్రజలు హక్కుల కోసం ఆందోళనలు చేస్తున్నారు. ఆ సమయంలో కాలిఫోర్నియా అటార్నీ జనరల్‌గా ఉన్న కమల.. నల్లజాతి ప్రజలు సంయమనం పాటించాలని కోరారు. ప్రజాస్వామికంగా, శాంతియుతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆఫ్రో అమెరికన్లపై పోలీసుల అరాచకాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అల్లర్లు చెలరేగడంతో డెమోక్రటిక్ పార్టీ నల్లజాతి మహిళను ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఎంచుకుంది. దేశ పరిస్థితుల పట్ల డెమోక్రాట్ల అంచనా తప్పలేదు. కమలా హారిస్ గెలిచింది. ఇప్పుడు ఏకంగా అధ్యక్ష పీఠం కోసం పోటీ పడుతోంది. అధ్యక్ష స్థానానికి పోటీపడ్డ తొలి నల్లజాతి మహిళగా చరిత్ర సృష్టించింది. ఇక గెలిస్తే కమలా హారిస్ మరో చరిత్రే..!